

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

సోమవారం 4-8-2025 పేజీలు: 16


# రూ.75 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

పెందుర్తి నియోజకవర్గం పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఆదివారం శంఖు స్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. వీ ఎం ఆర్ డి ఏ చైర్మన్ ఎం. వి ప్రణవ్ గోపాల్ , పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, మెట్రో పాలిటన్ కమిషనర్ విశ్వనాథన్ తదితరులు హాజరై సుమారు 75 కోట్ల రూపాయల నిధులతో శంకుస్థాపనలు చేశారు. రూ 8 కోట్ల వ్యయంతో చీమలాపల్లి నందు నిర్మించిన కన్వెన్షన్ సెంటర్ కు ప్రారంబోత్సవం చేశారు. వేపగుంట పినగాడి ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమైన సుమారు 3.12 కిలోమీటర్లు పొడవున 60 అడుగుల వెడల్పు బృహత్తర ప్రణాళిక రహదారిని రూ 15 కోట్ల రూపాయల ఖర్చుతో విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే లంకెలపాలెం – అసకపల్లి, దువ్వాడ రైల్వే స్టేషన్ రోడ్లను కలు పుతూ 100 అడుగుల బృహత్తర ప్రణాళిక రహదారి నిర్మాణానికి 31 కోట్ల రూపాయలతో, రూ 24.50 కోట్ల ఖర్చుతో చేపట్ట నున్న దువ్వాడ రైల్వే స్టేషన్ – గొల్లలపాలెం (తరువాయి 2వ పేజీలో)

# మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి సన్నాహాలు




- 15 నుంచి అమలు
- అదనంగా 175 బస్సులు

(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఈనెల 15వ తేదీ నుంచి అందుబాటులోకి రానుంది. దీనికి సంబంధించి ఏపీఎస్ఆర్టీసీ ఇప్పటికే బస్సులను సిద్ధం చేస్తోంది. విశాఖ జిల్లాలో ప్రయాణికుల రద్దీ పెరుగుదలని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ మేరకు జిల్లా ప్రజా రవాణా అధికారి బి. అప్పల నాయుడు ఆదివారం మీడియాతో మాట్లాడుతూ, “175 అదనపు బస్సులను నడిపే ప్రతిపాదనను ప్రధాన కార్యాలయానికి పంపాం. డ్రైవర్లకు ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణపై ఆన్లైన్ శిక్షణ ఇస్తున్నాం. అలాగే కండక్టర్లకు జీరో ఫేర్ టికెట్ల జారీ, టికెట్ ఇష్యూయింగ్ మెషిన్ల వినియోగంపై శిక్షణ అందిస్తున్నాం ” అని తెలిపారు. ప్రస్తుతం విశాఖ జిల్లాలో 70 నగర సర్వీసులతో కలిపి మొత్తం 114 రూట్లలో బస్సులు నడుస్తున్నాయి. ప్రతిరోజూ సగటుగా 2.35 లక్షల కిలోమీటర్ల దూరం ప్రయాణించి, 3.10 లక్షల మంది ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు చేర్చుతున్నారు. వీరిలో 1.50 లక్షల మంది పాస్ హెూల్డర్లు ఉండగా, రోజూ సుమారు 2,450 ట్రిప్పులు నిర్వహిస్తున్నారు. రుషికొండలోని ఐటీ. సెజ్ లో పని చేసేందుకు వచ్చే ఉద్యోగులకోసం ఎనిమిది ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు. ఈ ప్రాంతంలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ వంటి ఐదు రకాల సర్వీసులు అందుబాటులో ఉన్నాయి.

డిసెంబర్ 2025 నాటికి 100 ఎలక్ట్రిక్ బస్సులను రోడ్లపైకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అధికారులు వివరించారు. ఇవి పట్టణ రవాణా అవసరాలను తీర్చడంలో తోడ్పడతాయి. అదే సమయంలో వాయు కాలుష్యాన్ని కూడా తగ్గించనున్నాయి. “ఈ పథకం రాష్ట్రవ్యాప్తంగా అమలవుతుందా? లేక కొన్ని జిల్లాలకు పరిమితమవుతుందా?” అన్న విషయంలో ప్రభుత్వం నుంచి స్పష్టత కోసం ఎదురుచూస్తున్నాం” అని అప్పలనాయుడు వివరించారు. ఇలా ఉండగా బస్సుల కొరత కూడా ఆందోళన కలిగిస్తోంది. సుమారు 25 లక్షల జనాభా ఉన్న విశాఖ నగరానికి కేవలం 630 బస్సులే అందుబాటులో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సెంటర్ ఫర్ ఎక్కడ మీట్ అండ్ సోషల్ సైన్సెస్ మాజీ ప్రొఫెసర్, అర్బన్ స్టడీస్ నిపుణుడు సి. రామచంద్రయ్య మాట్లాడుతూ, “లక్ష మందికి కనీసం 60 బస్సులు ఉండాలి. ఆ ప్రమాణం ప్రకారం నగరానికి 1,500 బస్సులు అవసరం” అని అభిప్రాయపడ్డారు. ఏది ఏమైనా మహిళల ఉచిత బస్సు ప్రయాణం పథకం ఏ మేరకు అమలు జరుగుతుందో వేచి చూడాలి.

### అయ్యన్నకు అన్యాయం చేసిన వారికి

# అండగా కూటమి నేతలు?



**విశాఖపట్నం, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** అయ్యన్న పాత్రునికి అన్యాయం చేసిన వైసీపీ వ్యక్తులకే కూటమి ప్రభుత్వంలో అప్పనంగా మాజీ సైనిక ఉద్యోగి భూమికి ఎన్.ఓ.సి ఇచ్చారని కార్పొరేటర్ మూర్తి యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎండాడ సర్వే నెంబర్ 14/1 లో 5.10 ఎకరాల భూమిని వై.బాలి రెడ్డి, కుమారుడు వై. జోజీ రెడ్డి కాజేసారని ఆరోపించారు. రాయలసీమలో వ్యక్తి కి ఎక్స్ సర్వీస్ మెన్ గా విశాఖ లో భూమి ఎలా ఇచ్చారని యాదవ్ ప్రశ్నించారు. వైసీపీ హయంలో వి ఏం అర్ డి ఏ ఛైర్మన్ గా పనిచేసిన చేసిన సనపల చంద్రమౌళి,నర్సీపట్నంకు చెందిన సన్యాసి పాత్రుడు కుమారుడు వరుణ్ 100 కోట్లు విలువైన భూములు ఫాబ్రికెట్ చేసి చేజిక్కించుకున్నారని మూర్తి యాదవ్ తెలియజేశారు.అయ్యన్న పాత్రుడు తమ్ముని కొడుకు, వైసిపి సానుభూతి పరుడు వరుణ్ ఈ వ్యవహారం నడిపించాలని అని చెప్పారు. సన్యాసి పాత్రుడుకి(జమీల్) మేలు చేసేలా కూటమి ప్రభుత్వం అధికారులు (తరువాయి 2వ పేజీలో)

# అన్నదాతకు వెన్నుపోటు

### ధర్మాన కృష్ణదాస్



**నరసన్నపేట, ఆగస్ట్ 3, మేజర్ న్యూస్ :** “ఎన్నికల ముందు రైతుకు రూ.26 వేలు ఇస్తామని ఊదరగొట్టి, ఇప్పుడు 14 నెలల తర్వాత కేవలం ఏడున్నర లక్షల మందికే అన్నదాత సుఖీభవ పంపిణీ చేపట్టిన కూటమి మరో సారి రైతులను మోసం చేస్తోంది” అని మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ మండిపడ్డారు. ఆదివారం సాయంత్రం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ... గత ఏడాది రూ.10,716 కోట్ల రైతు సాయం ప్రభుత్వమే ఎగనామం పెట్టిందని ఆరోపించారు. దర్శి ప్రాంతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన కార్యక్రమాన్ని సినిమాలా అభివర్ణిస్తూ... “సెట్టింగ్ వేసి, మంచాలకు పచ్చరంగు కొట్టి నాటకం ఆడుతున్నారు” అన్నారు. రైతుకు పంటబీమా లేదు, మద్దతుదరలేదు, ఎరువులు లేవు, పురుగుమందులు (తరువాయి 2వ పేజీలో)

# ఫిరాయింపు కార్పొరేటర్ల ఓటు హక్కును రద్దు చేయాలి

### డిప్యూటీ మేయర్ సతీష్, ఫ్లోర్ లీడర్ 'బాణాల' డిమాండ్



**విశాఖపట్నం, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** విశాఖపట్నం మద్దిలపాలెంలో ఉన్న కృష్ణ కాలేజ్ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ కటుమురి సతీష్, జి.వి.ఎం.సి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ రావు ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీ ఫిరాయించిన కార్పొరేటర్లపై అనర్హత వేటు పెండింగ్‌లో ఉండగా స్టాండింగ్ కమిటీ ఎన్నికలు ఎలా నిర్వహించగలరు అని ప్రశ్నించారు. ఫిరాయింపుదారుల అనర్హత (తరువాయి 2వ పేజీలో)

(మొదటి పేజీ తరువాయి)

## రూ.75 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నుండి అమృతపురం వరకు 60 అడుగుల వెడల్పు బృహత్ ప్రణాళిక రహదారికి శంకుస్థాపన చేసారు. రూ. 58.50 లక్షల వ్యయం తో అభివృద్ధి చేసిన అనకాపల్లి జాతీయ రహదారి నుండి సబ్బవరం ప్రభుత్వం డిగ్రీ కళాశాల వరకు 40 అడుగుల వరకు తారు రోడ్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వీ ఎం ఆర్ డి ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా విశాఖను అభివృద్ధి చేయడంలో వీ ఎం ఆర్ డి ఏ ప్రధాన భూమిక పోషిస్తోందన్నారు. పినగాడి - వేపగుంట రహదారి నిర్మాణం ను గత పాలకులు నిర్లక్ష్యం చేసారని, దీనిని ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు. వీ ఎం ఆర్ డి ఏ పరిధిలోని అన్ని నియోజక వర్గాల్లో రహదారులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా గత పాలకులు తమకు అనుకూలంగా తయారు చేసుకున్న మాస్టార్ ప్లాన్ ను ప్రజాభీష్టం మేరకు మార్పులు చేయడం జరుగుతుందన్నారు. పెందుర్తి శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ వీ ఎం ఆర్ డి ఏ చైర్మన్, మెట్రోపాలిటన్ కమిషనర్ ఇద్దరు అడిగిన వెంటనే నియోజక వర్గంలో రహదారుల నిర్మాణానికి నిధులు కేటాయించడం ఎంతో గొప్ప విషయమని ఇరువురికి నియోజక వర్గ ప్రజల తరుపున ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు. మెట్రోపాలిటన్ కమిషనర్ కే ఎస్ విశ్వ నాధన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రమేష్ బాబు అత్యంత ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మరి వేపగుంట %-% పినగాడి రహదారీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించుకొన్నారని, ఈ రహదారి నిర్మాణం 6 నెలల్లో పూర్తి చేస్తామని అన్నారు. చీమలాపల్లి కన్వెన్షన్ సెంటర్ ప్రైవేట్ కన్వెన్షన్ సెంటర్లకు ధీటుగా వీ ఎం ఆర్ డి ఏ నిర్మాణం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, మధుసూదన రావు, కార్య నిర్వాహక ఇంజనీర్లు రామరాజు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## పిరాయింపు కార్పొరేటర్ల ఓటింగ్ హక్కును రద్దు చేయాలి

అంశం ప్రస్తుతం హైకోర్టులో ఉందని, ఇప్పటికే వారి పేర్లకు సంబంధించి కలెక్టర్ నోటీసులు పంపించారని తెలిపారు. స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో పార్టీ ఫిరాయించిన కార్పొరేటర్లకు ఓటు హక్కు కల్పించడం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు. వారి ఓటు హక్కును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పిరాయింపుదారుల ఓట్ల ఆధారంగా జరిగిన ఎన్నిక నిబంధనల ప్రకారం చెల్లదని హెచ్చరించారు. ఈ సమావేశంలో స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేసిన కార్పొరేటర్లు నక్కిల లక్ష్మి , సాది పద్మారెడ్డి, పల్లా అప్పలకొండ, బిపిన్ కుమార్ జైన్, కోడిగుడ్ల పూర్ణిమ, రేయి వెంకట రమణ కె.వి. శశికళ, గుండాపు నాగేశ్వరరావు ,మహమ్మద్ ఇమ్రాన్, ఉరుకూటి రామచంద్రరావు (చందు) తదితరాలు పాల్గొన్నారు.

## అన్నదాతకు వెన్నుపోటు

అందుబాటులో లేవు... అని ఆరోపించిన ఆయన... "రైతు భరోసా కేంద్రాల ద్వారా మేము అందించిన సేవలు ఇప్పుడు కనుమరుగయ్యాయి" అని ధ్వజమెత్తారు. ఈ పరిస్థితిని నిరసిస్తూ సోమవారం ఉదయం జిల్లా కేంద్రంలో అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలతో కలసి కలెక్టర్‌కు మెమోరాండం సమర్పించనున్నట్లు తెలిపారు. "రైతును దగా చేస్తున్న కూటమికి గుణపాఠం చెప్పే రోజు దగ్గర్లోనే ఉంది" అంటూ హెచ్చరించారు.

## అండగా కూటమి పెద్దలు?

సహకరించారని మూర్తి యాదవ్ వివరించారు. ఈ వ్యవహారంపై సీబీ సిఐడి విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు,భీమిలి శాసన సభ్యుడు గంటా శ్రీనివాసరావు రాసిన లేఖలు పరిగణన లోకి తీసుకుని ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించాలని మూర్తి యాదవ్ విజ్ఞప్తి చేశారు.

## గిరిజన ఆచారాలు, సంప్రదాయాలను ప్రతీ ఒక్కరు గౌరవించాలి

### గిరిజన సంక్షేమ శాఖామాత్యులు గుమ్మిడి సంధ్యారాణి





**పాచిపెంట / సాలూరు, ఆగష్టు 3, మేజర్ న్యూస్:** గిరిజన సంప్రదాయ, ఆచారాలను ప్రతీ ఒక్కరు గౌరవించాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖామాత్యులు గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. ఈనెల 9న జరగనున్న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సాలూరు బోసుబొమ్మ జంక్షన్ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు అంగరంగ వైభవంగా ర్యాలీని నిర్వహించారు. మంత్రి నియోజకవర్గ గిరిజనులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజన సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రతీ గిరిజన సోదరుడు, సోదరీమణులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. సాంప్రదాయ మేళతాళాలతో, దింసా నృత్యాలతో, గిరిజన సంప్రదాయ వేషధారణలో సాగుతున్న ర్యాలీలో మంత్రి పాల్గొని గిరిజనుల్లో మరింత ఉత్సాహాన్ని నింపారు. ర్యాలీలో గిరిజనులు ఆదివాసి ఐక్యతే మన బలం "గిరిజన గౌరవం - గిరిజన హక్కులు" వంటి నినాదాలు చేశారు. అనంతరం స్థానిక కమ్యూనిటీ హాల్‌లో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ గిరిజనుల ఆచారాలు, సంప్రదాయాలు, భాష, సాంస్కృతిక వారసత్వం పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని మంత్రి పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, విద్య, ఆరోగ్యం, మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం జరుగుతోందని అన్నారు. గిరిజన విద్యార్థులకు స్కాలర్‌షిప్ లు, వసతి గృహాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందిస్తున్నామని మంత్రి వివరించారు. గిరిజన అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రభుత్వానికి ప్రతీ ఒక్కరు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వివాహానికి చేయూత



**విజయనగరం టౌన్, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** పేదింటి అమ్మాయి వివాహానికి మేమున్నాం అంటూ జిల్లా ఆర్యవైశ్య మిత్రుల చారిటీ గ్రూప్ ముందుకు వచ్చింది. ఆదివారం సంఘం కార్యాలయం లో జరిగిన సమావేశం లో సంఘం అధ్యక్షులు ఆలవెల్లి శేఖర్ మాట్లాడుతూ, దివ్యాంగుడైన సుగ్గు జగన్నాథం తన కుమార్తె పావని వివాహం గురించి ఆర్థిక సహాయం కోరారని, వెంటనే స్పందించిన గ్రూప్ సభ్యులు రూ 35వేలతో శతమానం, కాసు, కాలు కడిగే సామానులు, పట్టు చీర, పెళ్లి బట్టలు, సారె సమకూర్చినట్లు శేఖర్ చెప్పారు, ఆదివారం పెళ్లి కుమార్తె తల్లిదండ్రులకు కార్యాలయం వద్ద అందజేసినట్టు తెలిపారు. కార్యదర్శి డిమ్స్ రాజు మాట్లాడుతూ విద్య, వైద్యం, వివాహంలకు చారిటీ గ్రూప్ వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో కోశాధికారి సముద్రాల నాగరాజు, మాచర్ల చంద్రశేఖర్ గుప్త, ఏ.వి.కృష్ణారావు, బండి వెంకట కామేశ్వరరావు, చెన్నా బుచ్చి జనార్ధనారావు పాల్గొన్నారు.

### ఆరికతోట జాతీయ రహదారిపై

## ఘోర రోడ్డు ప్రమాదం





**రామభద్రపురం, ఆగస్టు 3, మేజర్. న్యూస్:** మండల పరిధిలోని ఆరికతోట జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పలు వాహనాలు నుజ్జునుజ్జయ్యాయి. విజయనగరం నుంచి ఒడిషా వైపు వెళుతున్న లారీని పక్కకు తీసి నిలుపుదల చేసి డ్రైవర్ టిఫిన్కు వెళ్లడంతో లారీ ఒక్కసారిగా ముందుకు వెళ్లడంతో ఈ ప్రమాదం సంభవించింది. ముందుగా బొలేరో వాహనం ఢీకొనడంతో ఆ బొలేరో పక్కనే ఉన్న గోతిలో పడింది. అలాగే టిఫిక్ కోట్టు ముందు నిలుచున్న కొబ్బరి బొండాల ఆటోను కూడా లారీ ఢీకొనడంతో కొబ్బరిబొండాల ఆటో ఒక్కసారిగా టిఫిక్ కోట్టులోకి వెళ్లిపోయి లోపల ఉన్న వస్తువులను పూర్తిగా ధ్వంశం చేసింది. మరికొంత దూరం తరువాత ఆగి ఉన్న 3బైకులనుకూడా ఈ లారీ ఢీకొట్టి ఎదురుగా ఉన్న మరో ఆటోను ఢీకొట్టి నిలిచిపోయింది. ఈ ప్రమాదంలో రెండు బైకులు లారీ కింద ఉండిపోయి ఒక బైకు నుజ్జునుజ్జు అయింది. ఈ రోడ్డు ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు కాకపోవడంతో అక్కడ ఉన్నవారంతా ఊపిరిపీల్చుకున్నారు. ఆరికతోటకు చెందిన యజ్ఞల భాస్కరరావుకు చెందిన ఆటోతోపాటు టి కొట్టులో ఉన్న సామాన్లు మొత్తం ధ్వంశమయ్యాయి. అలాగే మొక్కజొన్న లోడుకోసం వచ్చిన బొలేరో వాహనం కూడా బోల్తాపడింది. మండల పరిధిలోని దుప్పలపూడి గ్రామానికి చెందిన చిప్పాడ రవితోపాటు మరో వ్యక్తి బైకు కూడా ఈ ప్రమాదంలో నుజ్జునుజ్జయ్యాయి. లారీ డ్రైవర్ అజాగ్రత్తవలనే ఈ ప్రమాదం జరిగిందని ప్రత్యక్ష సాక్ష్యులు తెలిపారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ స్తంభాన్ని ఢీకొని బైకిస్టు మృతి



**రామభద్రపురం, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని జన్నివలస గ్రామ సమీపంలో శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యుత్ స్తంభాన్ని ఢీకొని ఒక బైకిస్టు మృ తిచెందినట్టు ఎస్ఐ వెలమల ప్రసాద్ తెలిపారు. ఆయన వివరాల మేరకు మండలంలోని నేరెళ్లవలస గ్రామానికి చెందిన కుడుమూరు కన్నయ్యదొర (26) పని ముగించుకొని రామభద్రపురం నుంచి ఇంటికి బైకుపై వెళుతుండగా మార్గమధ్యంలో బైకు విద్యుత్ స్తంభానికి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఆదివారం ఉదయం అటువైపు వాకింగు వెళుత ఎన్న కొంత మంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఈ ప్రమాదం సమాచారం అందిందని తెలిపారు. మృతునికి భార్య భవానీతోపాటు పిల్లలు అజిత్ కుమార్, సోను ఉన్నారని, కూలిప నిచేసుకొని జీవనం సాగిస్తున్న ఆకస్మికంగా మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాడంగి సీహెచ్సీకి తరలించి భార్య భవానీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.




## చంద్రబాబు చిత్రపటానికి చెరుకు రైతులు పాలాభిషేకం



**మునగపాక, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** చెరుకు తోటల వద్ద తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శికర్రిసాయికృష్ణఆధ్వర్యంలో రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుచిత్రపటానికి పాలాభిషేకం చేసి తమకృతజ్ఞతను తెలియజేశారు.రైతులకు నేరుగా అండగా ఉండే నేత చంద్రబాబే అని, గతంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చినట్టే, ఈ సారి కూడా ఎన్నికలకు ముందే మొదటి హామీని అమలు చేయడం వలన నేటి రైతాంగానికి భరోసా కలిగిందని కర్రి సాయికృష్ణ అన్నారు. చెరుకు రైతుల జీవితాల్లో వెలుగులు నింపే చర్యగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి కి రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం లో భాగంగా నగదు నేరుగా రైతుల ఖాతాల్లో పడిందని ముఖ్యంగా పెట్టుబడి ఖర్చులకు ఇదొక పెద్ద ఊరటనిచ్చే సహాయమని తెలిపారు.రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని మరింత శక్తివంతం చేసేందుకు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం చేపట్టిన చర్యలు భవిష్యత్తులో ఇంకా మంచి ఫలితాలు ఇస్తాయని సాయికృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్ , విల్లూరి నర్సింగరావు, దాడి శివ, పెంటకోట శ్రీరామమూర్తి , సూరిసెట్టి అప్పలనాయుడు , దాడి భీమునాయుడు, బుద్దా వెంకటి మరియు రైతులు పాల్గొన్నారు

# అధికార పార్టీ నాయకులు అండదండతో రాత్రులు గ్రావెల్ దందా

## పట్టించుకోని సంబంధిత అధికారులు

**- 200 మిషన్లో 30 డంపర్లతో తరలింపు**
**- గ్రావెల్ మాఫియాపై జడ్పిటిసి ఫైర్**
**- లారీలతో తొక్కేయండి అంటూ బెదిరింపు**





**అచ్చుతాపురం, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** మండలంలోని వెదురు వాడ కొండ (సర్వే నెం. 1) వద్ద భారీ స్థాయిలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు కలకలం రేపుతున్నాయి. ఈ ఘటనపై జడ్పిటిసి సభ్యుడు నర్మాల కుమార్ తీవ్రంగా స్పందించారు. ఆగస్ట్ 2వ తారీఖు రాత్రి నలభై లారీలతో, నాలుగు భారీ మిషన్లతో అక్రమంగా గ్రావెల్ తరలింపు జరుగుతుందని సమాచారం మేరకు ఆయన అక్కడికి చేరుకున్నారు. ఈ అక్రమాలను ఎమ్మెల్యే అన్నయ్య సతీష్ అనుచరుడు చిన్నారావు సోదరుడు కొరుపోలు సరోజిరావు నేతృత్వంలో నిర్వహిస్తున్నట్లు ఆయన ఆరోపించారు.ఈ చర్యలను అడ్డుకునేందుకు మండల వైయస్సార్ యువజన అధ్యక్షుడు గంగోలి శ్రీనుతో కలిసి కుమార్ స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి విపరీతమైన ప్రతిఘటనను ఎదుర్కొన్నారు. నార్మల్ కుమార్ వర్ణనలో, సరోజిరావు లారీ డ్రైవర్లకు “కుమార్ పైనుంచి నెమ్మదిగా వెళ్తే పరవాలేదు” అంటూ దురుసుగా ప్రవర్తించారని వైకాపా నాయకులు తెలిపారు.

“ఈ అక్రమ గ్రావెల్ మాఫియాను వైయస్సార్ పార్టీ తరఫున ఎంతటి పరిస్థితుల్లోనైనా అడ్డుకుంటాం,” అంటూ కుమార్ స్పష్టం చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, మైన్స్ ఎడి, తహశీల్దార్, స్థానిక సీఐకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఇకపై సెజ్ కంపెనీ వంటి ప్రైవేట్ సంస్థల్లో జరుగుతున్న అవినీతిని కూడా వెలికితీసేందుకు పెద్ద ఎత్తున ఉద్యమానికి సన్నద్ధమవుతున్నట్లు నార్మల్ కుమార్ తెలిపారు. ఈ ఉద్యమంలో స్థానిక సమన్వయకర్త ధర్మశ్రీ, జడ్పిటిసి రాంబాబు, ఎంపీపీ కోన సంధ్య బుజ్జి, మండల పార్టీ అధ్యక్షుడు శంకర్, నేత భీమిని వెంకటేశ్వర్లు పాల్గొంటారని తెలిపారు.

## డెంటల్ ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజు



**రావికమతం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన వెంకట డెంటల్ ఆసుపత్రిని ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ రాజు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో దంత సంబంధిత వ్యాధుల కు చికిత్స అందించాలని ఆలోచన రావడం మంచిదే అన్నారు. మండల కేంద్ర ప్రజలు ఈ ఆసుపత్రిని సద్వినియోగపరచుకోవాలని కోరారు. వైద్యాధికారిణి హినిత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నామమాత్రపు రుసుముతోనే దంత సంబంధిత వ్యాధులకు చికిత్స అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బాబు షురూటీ మోసం గ్యారంటీ



**అచ్చుతాపురం, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త లికరణం ధర్మశ్రీ బాబు షురూటీ మోసం గ్యారంటీ గ్రామ రచ్చబండ కార్యక్రమంలో భాగంగా 2వ రోజుం యలమంచిలి మండలంలోని పులపర్తి, గుండ్రిబిల్లి,కృష్ణాపురం మరియు లక్కవరం గ్రామాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థాయి నాయకులు, కార్య3కర్తలతో కలిసి పరిచయం అవుతూ,

గ్రామ కమిటీలను త్వరగా పూర్తి చేయాలనిలిచంద్రబాబు మోసాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు తెలియజేయాలని ప్రతి కార్యకర్తను ధర్మశ్రీ ఆకాంక్షించారు. వైసీపీ బలోపేతానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్ మాజీ ఎంపీపీ బొద్దపు ఎర్రయ్య దొర, జెడ్పీటీసీ సేనాపతి సంధ్యారాణి రాము గారు, మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాథ్ మర్రి రాజు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మూర్తి, ఆయా గ్రామాల స్తానిక వైసీపీ నేతలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఆయన తెలిపారు.

# భరణికం యువకుడి ప్రతిభ

## ఏ.పీ.ఎస్.పి. కానిస్టేబుల్‌గా ఎంపికైన అభిలాష్



**పరవాడ, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా, పరవాడ మండలం, భరణికం గ్రామానికి చెందిన బొండా అభిలాష్ ఇటీవలే వెలువడిన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాలలో (125/200) శ్రీకాకుళం బెటాలియన్ కు ఏపీఎస్పీ (ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్) గా ఎంపికయ్యారు. 200 మార్కులకు గాను 125 మార్కులు సాధించి కానిస్టేబుల్ గా అర్హత సాధించారు. భరణికం గ్రామానికి చెందిన బొండా సత్యారావు రామలక్ష్మి దంపతులకు ఒక కుమారుడు, ఒక కుమార్తె. బొండా అభిలాష్ గత ఆరు సంవత్సరాల నుండి ఆర్మీ, కానిస్టేబుల్, కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ప్రిపేర్ అవ్వగా, తను పడ్డ కష్టానికి తగిన ప్రతిఫలం కానిస్టేబుల్ రూపంలో లభించింది. ఇలాంటి యువకులను ఆదర్శంగా తీసుకొని ఎంతోమంది యువతీ యువకులు సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నారు.

# బాడంగి మెయిన్ రోడ్డుపై ప్రాణభయం

### రహదారి కబ్జాలతో పౌరులకు తీవ్ర అసౌకర్యం

### గుంతలు రహదారితో వాహనదారులు అవస్థలు



**బాడంగి, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** బాడంగి మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డులో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. రహదారిపై గుంతలు, అడ్డ దిడ్డంగా పారిపోయిన దుమ్ము, అదనంగా రోడ్డు పక్కనున్న ఆర్ అండ్ బి స్థలాలను అక్రమంగా ఆక్రమించుకోవడంతో రహదారి మార్గం మరింత సంకుచితమైంది. ఈ రహదారి రామభద్రపురం నుంచి ఒడిశా వైపు రాజాం దిశగా వెళ్లే ప్రధాన జాతీయ రహదారి కావడంతో ఎప్పటికప్పుడు భారీగా వాహనాల రాకపోకలు జరుగుతుంటాయి. అయితే, ఆర్ అండ్ బి స్థలాలను కొంతమంది అక్రమంగా ఆక్రమించి పక్కా షాపులు నిర్మించుకొని వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. లక్షల్లో అడ్వాన్సులు, వేలల్లో అద్దెలతో అక్రమంగా సంపాదనలో మునిగిపోయారు. ప్రభుత్వ స్థలాన్ని వ్యక్తిగత జాగీరులుగా మార్చి నిబంధనలు తుంగలో తొక్కుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్డు పక్కన ప్రభుత్వ హైస్కూలు, గురుకుల పాఠశాల, ప్రైవేట్ విద్యాసంస్థలు, కళాశాలలు ఉండటంతో ప్రతి రోజు అనేక మంది విద్యార్థులు ఈ రహదారిపై నడిచి వెళ్లాల్సి వస్తోంది. ఆ విద్యాసంస్థలు ప్రహరీ గోడను ఆనుకొని పోటీ తత్వంతో వ్యాపారాలు చేస్తూ అనియంత్రిత ట్రాఫిక్, రోడ్డును కబ్జా చేయడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు ఒక వాహనం ఆగి మరొక వాహనం వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో ప్రయాణికులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బాడంగి మెయిన్ రోడ్డుపై ప్రయాణిస్తున్నారు. రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్‌కు అనుగుణంగా రహదారి విస్తరణ తక్షణ అవసరం అని ప్రజలు కోరుతున్నారు. రహదారికి ఇరువైపులా కనీసం 40 నుంచి 50 అడుగుల వెడల్పు ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. బాడంగి మెయిన్ రోడ్డు గుంతలతో అధ్వానంగా ఉండడంతో వాహనదారులు పాదాచారులు ప్రయాణికులు ఆదమరిచి ప్రయాణాలు చేస్తే అధోగతి పాలేనని బిక్కు బిక్కు మంటూ అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని భయపడుతూ ప్రయాణాలు కొనసాగిస్తున్నామని వాపోతున్నారు ఈ అంశంపై సంబంధిత శాఖలు, ప్రజా ప్రతినిధులు స్పందించి ప్రభుత్వం చేఈ ప్రధానమైన రహదారిని ఫోర్ లైన్ రహదారిగా అభివృద్ధి పరిచినట్లు చేసి ప్రభుత్వం నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలని తగిన చర్యలు తీసుకోవాలని మేధావులు, వాహనదారులు, ప్రయాణికులు, విద్యార్థుల తల్లిదండ్రులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి శ్రీనివాస్



**విజయనగరం, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** ఆపదలో ఉన్న బాధితులను అదుకోవడంలో తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సీఎం సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను తమ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఆదివారం మంత్రి శ్రీనివాస్ అందజేశారు. గంట్యాడ మండలం రేగుబిల్లి గ్రామానికి చెందిన కంచి పద్మావతికి రూ. 1,16,414, గజపతినగరం మండలం ఎం.కొత్తవలస గ్రామానికి చెందిన పట్నాన సురేష్ కుమారుడు సూర్య సాత్విక్ రూ.48,401 విలువైన చెక్కులను అందజేశారు. వీటితో పాటుగా బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు రాసిన లేఖను కూడా బాధితులకు మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# అభివృద్ధిని చూసి ఓర్వలేక 'బొత్స' విమర్శలు

### బొత్సపై మంత్రి కొండపల్లి ఘాటు విమర్శలు



**పూసపాటిరేగ, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** కూటమీ ప్రభుత్వ పాలనపై విమర్శించే హక్కు జిల్లాకు చెందిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కు లేదని, జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి ని చూసి ఓర్వలేకే బొత్స సత్యనారాయణ దిగజారే విధంగా మాట్లాడడం శోచనీయమని రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు బొత్స విమర్శలను తిప్పికొట్టారు. మండలంలోని నడిపెల్లి పంచాయితీలో కొవ్వాడ అను విద్యుత్ కేంద్రం సి ఎస్ ఆర్ నిధులతో లక్షల బియ్యంతో చేపట్టిన నూతన పాఠశాల భవనాన్ని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత తో కలిసి ఎమ్మెస్ ఎం ఈ కొండపల్లి శ్రీనివాసరావు ఆదివారం ప్రారంభించారు. అనంతరం కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సభలో కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాకు చెందిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కూటమి ప్రభుత్వ పాలనపై ఏమి చేయలేదన్న ధోరణిలో మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. గత కాంగ్రెస్, వైకాపా ప్రభుత్వాల్లో వివిధ శాఖల మంత్రులుగా చేసిన బొత్స సత్యనారాయణ జిల్లాకు ఏం చేశారో చెప్పాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే భోగాపురం ఎయిర్పోర్ట్ తో పాటు పలు పరిశ్రమల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు బొత్సకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంటే బొత్స ఓర్వలేకే పసలేని విమర్శలు చేస్తున్నారంటూ కొండపల్లి మండిపడ్డారు. కూ టమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను ఇవ్వడమే కాకుండా మిగిలిన సంక్షేమ కార్యక్రమాలను కూడా అమలు చేస్తున్న విషయాన్ని బొత్స గుర్తించుకోవాలన్నారు. విజయనగరం ఎమ్మెల్యే ఐతిథి గజపతి రాజు మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థను పటిష్టపరిచే విధంగా చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. గతంలో తెదేపా ప్రభుత్వంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుష్కాలతో ప ఉండేదని గత వైకాపా ప్రభుత్వంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆ సదుపాయం లేకపోవడంతో విద్యార్థులకు ఇంటర్మీడియట్ పాఠ్యపుస్తకాలను అందించాలని, అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా సమకూర్చాలని నారా లోకేష్ కు విన్నవించిన విషయాన్ని గుర్తు చేయగా ఆ విద్యార్థులకు ఇప్పుడు మధ్యాహ్న భోజనంతో పాటు పాఠ్యపుస్తకాలు అందించే విధంగా నారా లోకేష్ చొరవ తీసుకోవడంతో విద్యా వ్యవస్థ మరింత పటిష్టమవుతుందన్నారు. నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ నియోజకవర్గంలో అందరి సహాయ సహకారాలతో నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదింతేందుకు తన వంతు కృషి చేయనున్నట్లు తెలిపారు. నెల్లిమర్ల తెదేపా ఇంచార్జ్, మార్క్ఫెడ్ రాష్ట్ర అధ్యక్షులు కర్రోతు బంగారు రాజు మాట్లాడుతూ గత వైసిపి ఐదేళ్ల పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ అమలయ్యాయా అని వైసిపి నేతలు ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నా ముఖ్యమంత్రి అని అటువంటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో మరో 20 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో ఎరువులు కొరత ఉందంటూ వస్తున్న విమర్శలో ఇటువంటి పస లేదన్నారు. ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా కర్రోతు స్పష్టం చేశారు. డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున మాట్లాడుతూ జిల్లా సహకార బ్యాంకు గత 30 ఏళ్లుగా ఒకే కుటుంబం చేతిలో ఉండేది అంటూ బొత్స కుటుంబం పై పరోక్షంగా విమర్శలను వ్యక్తం చేశారు. ఇప్పుడు రైతులందరికీ బ్యాంకు ద్వారా రుణాలు అందించేందుకు వారికి న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా నాగార్జున స్పష్టం చేశారు. సర్పంచ్ లంకలపల్లి గాయత్రి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామి నాయుడు, నాయకులు చిన్నం నాయుడు, కంది చంద్రశేఖర్, రాజారావు, లంకలపల్లి శ్రీనివాసరావు, హెూయ్కిరి ప్రసాదరావు, జగన్నాథం, తమ్మి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయములో జ్ఞాన వినోదం.. చదవడం మాకిష్టం కార్యక్రమం



**తెర్లా, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** విజ్ఞానంతో పాటు వినోదం కోసం గ్రంథాలయాలకు తరలి రావాలని గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి పిలుపునిచ్చినారు .ఆదివారం స్థానిక గ్రంథాలయంలో చదవడం మాకిష్టం అన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రంథాలయానికి వచ్చి విజ్ఞాన వినోదం కోసం విధిగా పుస్తక పఠనం చేయాలని తద్వారా మనోవికాసం పొందాలని ఆయన ఆకాంక్షించారు. గ్రంథాలయంలో చరిత్రకారులు విప్లవ వీరులు వంటి వీర గాథలు పుస్తకాలు అలాగే పిల్లల కోసం హాస్యవల్లరి పొడుపు కథలు నీతి కథలు వంటి పుస్తకాలను ఏర్పాటు చేశామని వాటిని పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పవిత్రమైన గ్రంథాలయాన్ని దేవాలయంగా భావించి వయోవృద్ధులు యువత గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేస్తే ఫలితం ఉంటుందని ఆయన తన అభిప్రాయాన్ని వెల్లడించారు .అనంతరం పిల్లలకు రకరకాల పోటీ లు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆయనతో పాటు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ఉద్యోగి రమేష్ పిల్లలు పాఠకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ శరత్‌ను సన్మానించిన పూర్వ విద్యార్థులు



**బొబ్బిలి, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** స్నేహితుల దినోత్సవం సందర్భంగా, సంస్థానం ఉన్నత పాఠశాల 10వ తరగతి 1989-90 పూర్వ విద్యార్థులు వారి ఆప్తమిత్రుడు అయినటువంటి రాంబార్కి శరత్ బాబు బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ పదవి చేపట్టిన శుభ సందర్భంగా మిత్రులందరూ ఆదివారం ఘనంగా సత్కరించారు. ఆయనతో ఉన్న అనుభవాలను గుర్తు చేసుకుని ఈ కార్యక్రమాన్ని స్నేహితుల దినోత్సవం నాడు సుమారు ఒక 150 మంది మిత్రులు కలిసి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్నేహితులతో పాటు మున్సిపల్ కౌన్సిలర్ లు, అభిమానులు, శ్రేయోభిలాషులు, పాల్గొన్నారు.

## తేట తెలుగు శతకం పుస్తకావిష్కరణ లో పాల్గొన్న ఎమ్మెల్యే బేబినాయన, ఎమ్మెల్సీ గాదె



**బొబ్బిలి, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** విద్యార్థులు కు చదువు చెప్పడమే కాదు, రచనలో కూడా మంచి నైపుణ్యం గల ఉపాధ్యాయుడు మన చింతా రమణ అని పలువురు కొనియాడారు. ఈ మేరకు గాదెలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు చింతా రమణ మాష్టారు రచించిన తేట తెలుగు శతకం పుస్తకం రచించారు. ఈ పుస్తకావిష్కరణ ను ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన), ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు పాల్గొని రమణ మాష్టారు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పి రవికుమార్, గ్రంథాలయం డైరెక్టర్ రౌతు రామమూర్తి నాయుడు, పి ఆర్ టి యు నాయకులు వాలేటి తవిటినాయుడు తదితరులు పాల్గొన్నారు.




## ఎచ్చెర్లలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయండి

### ఎమ్మెల్యే ఈశ్వరరావు విజ్ఞప్తి



**శ్రీకాకుళం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** ఎచ్చెర్ల నియోజకవర్గంలో చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ఎం.ఎస్.ఎం.ఇ, ఎన్నారై, సెర్ప్ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను కోరారు. శుక్రవారం ఉదయం జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి ఎమ్మెల్యే నివాసానికి వచ్చిన సందర్భంగా ఈ విషయమై వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల కూటమి నాయకులు పాల్గొన్నారు

## దళితులకు అన్యాయం చేస్తున్న అధికారులు...

### - ప్రత్యక్ష పోరాటం చేస్తాం సిఐటియు..



**జలుమూరు, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** మండలంలోని టెక్కల పాడుకు చెందిన దళితుడైన దివ్వలస రమణకు 1976లో ప్రభుత్వము తమకు ఇచ్చిన ఐదు సెంట్లు నివేశన స్థలములో 1996 లో ప్రభుత్వ ఆర్థిక సహాయముతో పక్కా ఇల్లు నిర్మించుకొని నివసిస్తున్నామన్నామని తెలిపారు. దళితునికి ప్రభుత్వం ఇచ్చిన స్థలములోని నిర్మాణాన్ని తొలగించి సుమారు ఒక సెంటు స్థలాన్ని గ్రామ పెత్తందారుడు అయినా చెంచల కృష్ణమూర్తి ఆక్రమించిన ఘటనలో వెంటనే ఉన్నతాధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. తమ వ్యవసాయ భూములో చెంచల కృష్ణమూర్తి కలుపుకున్నట్లు తెలియజేశారు. ఈ విషయాన్ని దివ్వల రమణ ప్రజాసంఘాల నాయకులకు మొరపెట్టుకున్నారు. ఈ దురాక్రమలను తొలగించి తన పెరటి స్థలము తనకు ఇప్పించమని 7 నెలలుగా మండల, జిల్లా స్థాయి అధికారులను పలుమార్లు కలిసిన న్యాయము జరగలేదని వారు వాపోయినట్లు పేర్కొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగారావు, మాట్లాడుతూ జిల్లా అధికారుల వెంటనే స్పందించి దళిత కుటుంబానికి న్యాయం చేయాలని, ఆక్రమించిన స్థలమును ఎలాంటి ఒత్తులకు తలోగ్గకుండా దళితునికి అప్పగించాలని ఆదివారం డిమాండ్ చేశారు. లేదంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సవరియ్యు, తలసముద్రం మోహన్ రావు, సి ఐ టి యు జిల్లా కమిటీ సభ్యులు ఆర్ సురేష్ బాబు ఆక్రమిత స్థలాన్ని పరిశీలించారు.

## సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

### - విద్యాశాఖలో విలీనం చేయాలి

### - త్వరలో ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తాం




**శ్రీకాకుళం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలని, ఇతర సమస్యలు పరిష్కారాన్ని కోరుతూ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో "ఛలో విజయవాడ" కార్యక్రమానికి నిర్వహిస్తామని శ్రీకాకుళం యూటీఎఫ్ కార్యాలయంలో ఒక ప్రెస్ మీట్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ బి. కాంతారావు మాట్లాడుతూ, ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని, తక్షణమే హెచ్.ఆర్ పాలసీ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం అందించే విధంగా మినిమమ్ ఆఫ్ టైం స్కేల్ అమలు చేయాలని, గతంలో జరిగిన సమ్మె ఒప్పందాలను అమలు చేసి వేతన పెంపు కల్పించాలన్నారు. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు.అలాగే ఉద్యోగులకు ఈపీఎఫ్,గ్రాట్యుటీ, మెడికల్ సెలవులు, హెల్త్ కార్డులు వంటి హక్కులు కల్పించాలని, ఔట్సోర్సింగ్ సిబ్బందిని కాంట్రాక్ట్ పద్ధతికి మార్చాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సంఘటన పరిశీలిస్తే కేజీబీవి పాఠశాలల ప్రిన్సిపల్స్‌పై రాజకీయ ఒత్తిడిని నియంత్రించాల్సిన అవసరం ఉందని, విద్యా వ్యవస్థను రాజకీయ దుర్వినియోగానికి గురి కాకుండా పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు.ఈ ప్రెస్ మీట్‌లో జిల్లా గౌరవాధ్యక్షులు పి. తేజేశ్వరరావు, జిల్లా నాయకులు ఎల్వీ రమణ, ఎం. ఉమాపతి, లోకేశ్ తదితరులు పాల్గొన్నారు. వారు ప్రభుత్వాన్ని తక్షణంగా చర్చలకు పిలిచి, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఏ. ఎం. సి డైరెక్టర్లను అభినందించిన కూటమి నాయకులు



**నరసన్నపేట, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ఆదివారం ప్రమాణ స్వీకారం చేసిన పట్టణానికి చెందిన తంగుడు నాగేశ్వరరావు,ఊన్న కృష్ణవేణి లను అభినందించిన పట్టణ టిడిపి నాయకులు ఉప సర్పంచ్ కృష్ణ బాబు, మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు, వార్డు సభ్యులు బోయిన సతీష్, ఊన్న వైకుంఠరావు, జామి వెంకట్రావు, ఇతర నేతలు. కూటమి ప్రభుత్వం మార్కెట్ కమిటీలో అన్ని వర్గాలకి సమ ప్రాధాన్యత ఇచ్చిందని వీరన్నారు. రైతులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ మార్కెట్ కమిటీ పాలనలో ముందుకు సాగాలని వీరు ఆకాంక్షించారు..

## ఆలయ విశిష్టతను భావితరాలకు తెలియజేయాలి

### రాష్ట్ర హెూం శాఖా మాత్యులు వంగలపూడి అనిత



**శ్రీకాకుళం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** శ్రీకూర్మనాథ స్వామి వారి యొక్క విశిష్టతను భావితరాలకు తెలియజేసేందుకు పురాతన జ్ఞాపకాలను కాపాడుకోవాలని రాష్ట్ర హెూం, విపత్తుల నిర్వహణ శాఖా మాత్యులు వంగలపూడి అనిత తెలిపారు. అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని ఆదివారం దర్శించుకున్న అనంతరం ఆమె శ్రీకూర్మనాథ స్వామి వారిని దర్శించుకుని వేద పండితులు ఆశీర్వచనాలు అందుకున్నారు. శ్రీకూర్మనాథ స్వామి వారి ఆలయంలో ఉన్న వేద పండితులు ఆలయం యొక్క ప్రాముఖ్యతను మంత్రికి వివరించారు. ఆలయంలో గోడల పై ఉన్న మ్యూరల్ పెయిటింగ్ గూర్చి మంత్రికి తెలియజేశారు. ఆలయ కార్యనిర్వాహక అధికారి నరసింహనాయుడు మంత్రికి శ్రీకూర్మనాథ స్వామి వారి చిత్రపటం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయం యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే చిత్రాలు భద్రత, ఆలయం అభివృద్ధి, తదితర వాటిపై దేవాదాయశాఖ మంత్రితో మాట్లాడతానన్నారు. శ్రీకూర్మాంలో శ్రీకూర్మనాథ స్వామి వారి దేవస్థానం వద్ద మంత్రకి ఘన స్వాగతం పలికారు.


## నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడి



**శ్రీకాకుళం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక జిల్లా పరిషత్ లో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం



**మెలియాపుట్టి, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నదాత సుఖీభవ పథకం కింద అన్నదాతల ఖాతాలో 7000 రూపాయలు జమ చేశారని కోసమాల పిఎసిఎస్ అధ్యక్షులు సలాన మోహన్ రావు అన్నారు. ఆదివారం మెలియాపుట్టి మండలంలోని మాకనపల్లి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఆయన ఇంటి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలన చేసిన అభివృద్ధి సంక్షేమం వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగస్టు 15వ తేదీన మరో హామీ నెరవేర్చుతున్నారని మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిస్తారని అన్నారు. ఎన్నికలలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నారన్నారు. వైసిపి నాయకులు చేస్తున్న తప్పుడు ఆరోపణలను తిప్పుకొట్టాలని పిలుపునిచ్చారు.మండల టిడిపి అధ్యక్షుడు నంబాల వెంకటరావు, కదంబల పైడిరాజు, బాలరాజు, జనార్ధన్, రామారావు తదితరులు ఉన్నారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలేవి ?



**మురళినగర్, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,జోన్5,51వవార్డు, మాధవధార ఈస్ట్ పార్క్ సచివాలయం సంఖ్య 286 లో నిబంధనలకు విరుద్ధంగా అనాధికారిక అక్రమ నిర్మాణం జరిగింది ఈ నిర్మాణానికి అదనముగా వేసిన ఫ్లోర్ కి ఎటువంటి అనుమతులు లేవు ఈ మధ్యకాలంలో జోన్5 లో అనాధికారికి నిర్మాణాల సంఖ్య అధికమవుతుంది అక్రమ నిర్మాణాలను అరికట్టే తీరిక టౌన్ ప్లానింగ్ అధికారులకు లేనట్లు ఉందని స్థానికులు అంటున్నారు అక్రమ నిర్మాణం అని తెలిసినవ టువంటి చర్యలు తీసుకోకపోవడం విశేషం జోన్5 ఏసీపీ అక్రమ నిర్మాణాలు పై చర్యలు తీసుకున్న దిశగా అడుగులు వేయడం లేదని నిర్మాణదారులను ప్రోత్సహించే విధంగా నడుస్తున్నారని స్థానికులు ప్లానింగ్ వారిపై విమర్శల అస్త్రం కురిపిస్తున్నారు ఇంత విలాసవంతమైన ప్రాంతంలో నిర్మాణాలు జరగడం వలన కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు బిల్డర్లు ప్రజలు నష్టపోతున్నారు పర్యావరణ సమస్యలు నీటి సమస్యలు డ్రైనేజీ సమస్యలు విద్యుత్ వినియోగం అంశాలపై ప్రజలు ఇప్పటికే ఆందోళన చెందుతున్నారు అక్రమ నిర్మాణాలు వలన ప్రభుత్వ ఆదాయానికే కాదు ప్రభుత్వ వనరులు కూడా నష్టం చేకూరే అవకాశం ఉంది గనుక జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ ఏసిపి శాస్త్రి అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## నిర్వాసిత సొసైటీలో విచిత్రమైన తొలగింపు..

**- సొసైటీ మొత్తం అవినీతి మయం.**

**- సొసైటీ కాలం ముగిసినా కొనసాగింపు.**

**- సొసైటీ అధ్యక్షులే అక్రమాలకు కేరాఫ్**



**గాజువాక, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** ఒక్క ఆర్ నెంబర్ తో అనేక స్థలాలు కాజేత, ఉక్కు అధికారులకు ఆదివారం అందించే ముక్క కోసం మొక్కల పేరుతో దోపిడీ. ఇవన్నీ అందరి ముందు అంటుందని అక్రమ తొలగింపు. వివరాల్లోకి వెళ్తే పెద గంట్యాడ డిస్ ప్లేస్డ్ పెర్సన్స్ కో ఆపరేటివ్ సర్వీస్ సొసైటీ ఉక్కులో మొక్కలు, పార్కులు నిర్వహిస్తుంది. ఈ సొసైటీ లో నిర్వాసితులు కాని వారికి కూడా నిబంధనలకు విరుద్ధంగా ఉపాధి కల్పిస్తున్నారు. అయితే ఈ సొసైటీ మొత్తం అవినీతి, అక్రమాలతో నిండిపోయింది. ఈ సొసైటీ చేసే పనులకు బిల్లులు ఉండవు .సర్వ సభ్య సమావేశాలు ఉండవు, వున్నా కాగితాల్లోనే. సొసైటీలో డైరెక్టర్స్ కి నెలకు 5000 ,అధ్యక్ష ,కార్యదర్శి, కోశాధికారి ఒక్కొక్కరికి 10000 సొంతంగా తీసుకుంటున్నారు. అలాగే బయట అప్పులు చేశామని ,వడ్డీ వ్యాపారాలు చేసుకుంటున్నారు.బ్యాంకు అధికారులు గాని, విశాఖ ఉక్కు యాజమాన్యం గాని ,ఆడిట్ అధికారులు కాని సొసైటీలో జరిగే అక్రమాలపై పట్టించుకోకపోవడం విశేషం. నిర్వాసిత ఒంటరి మహిళా కార్మికురాలు దేవర అప్పల కొండమ్మ సొసైటీలో జరిగే అక్రమ వ్యవహారాలపై అందరి దృష్టికి తీసుకువెళుతున్నదని సొసైటీ అధ్యక్షుడు ఆమెను ఉద్యోగంలో నుంచి తొలగించారు. ఈమె తమ్ముడు ఉద్యోగ విరమణ పొందాడన్న కారణం చూపించి నిర్వాసిత సొసైటీ అప్పలకొండమ్మ పొట్ట కొట్టడం పై నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సొసైటీ పై ఉక్కు యాజమాన్యం ఎందుకు అభిమానం చూపుతున్నదో అంతు చిక్కడం లేదు. సంబంధిత ఉక్కు అధికారులు సొసైటీ నుంచి నెల నెల మామూలు తీసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్మికులకు చెల్లిస్తున్న మొత్తానికి ఆర్ ఐ ఎన్ ఎల్ నుండి తీసుకుంటున్న మొత్తానికి మధ్య వున్న వ్యత్యాసం సొమ్ము పంపకాలు చేసుకోవడం మూల కారణం అని అప్పల కొండమ్మ ఆరోపిస్తున్నది. స్టీల్ ప్లాంట్ ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి సంబంధిత సొసైటీ పై విచారణ చేసి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉక్కు నిర్వాసితులు కోరుతున్నారు.

## 87వ వార్డ్‌లో నూతనంగా వేసిన సీసీ రోడ్ పరిశీలన

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాధం (జగన్)



**గాజువాక, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధి వడ్లపూడిలో నూతనంగా వేసిన సీసీ రోడ్డును పరిశీలించిన రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం (జగన్). ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తుందని ప్రజల ఆలోచనలకు తగ్గట్టు వారికి ఏ అభివృద్ధి కావాలో ఆ పనులు మాత్రమే చేయడం జరుగుతోందన్నారు.. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు సాగి విజయరామరాజు, సెక్రటరీ బొట్టా ప్రకాష్, జన సైనికులు కర్రి నర్సింగరావు, తుట్టా పైడ్రాజు, సుందర్, సునీల్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మెగా డెంటల్‌క్యాంప్‌నకు విశేష స్పందన

### జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు



**పెద గంట్యాడ, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 76 వార్డు బాబు జగజీవన్ రామ్ కాలనీ లో " వీ టెల్ " డెంటల్ క్లినిక్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా డెంటల్ క్యాంప్ నిర్వహించారు. కార్య క్రమానికి ముఖ్య అతిథిగా వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు పాల్గొని మెడికల్ క్యాంప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ యువత ముందుకు వచ్చి ఇటువంటి మెడికల్ క్యాంప్ లు నిర్వహించేందుకు సహకరించి ముందుకు రావడం అభినందనీయం అని అన్నారు. ఇటువంటి మెడికల్ క్యాంప్ లు ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. త్వరలో మెగా" ఐ"క్యాంప్ ను కూడా ఏర్పాటు చేద్దామని తెలిపారు. కార్య క్రమంలో వార్డు అధ్యక్షుడు రాజేష్, మనోహర్, పెంటారావు, రమణ, కన్నారావు, రాము సర్, మహేష్, హేమంత్, సురేష్, శ్యామ్, అభి కాలనీ యువకులు, మహిళలు, హాస్పిటల్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి కబ్జా, నకిలీ పత్రాల సృష్టికర్తపై చర్యలు తీసుకోండి

### జిల్లా కలెక్టర్ ను ఆదేశించిన సీఎం కార్యాలయం

**అగనంపూడి, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** కొండయ్యవలస గ్రామ మాజీ ఇంచార్జి సర్పంచ్ కుమారుడు, ఉక్కు ఉద్యోగి అయిన పిల్లా వరహా విశ్వప్రసాద్ అలియాస్ రవి ప్రభుత్వ భూమిని కబ్జా చేసాడు.ఇతను మేరీడ్ మేజర్ కుమారుడి కోటాలో స్టీల్ ప్లాంట్ కేటాయించి నట్టు సదరు స్థలానికి నకిలీ ధ్రువీకరణ పత్రాలు సృష్టించాడు. ఆపై కబ్జా చేసిన స్థలాన్ని రాజస్థాన్ వారికి 55 లక్షలకు అమ్మేశాడు.ఇతని కబ్జా వ్యవహారాలు ఫిర్యాదుదారు పట్టా రామ అప్పారావు సమాచార హక్కు చట్టం తో సేకరించి రాష్ట్ర ముఖ్యమంత్రి వారికి సి పి జి ఆర్ ఏ యం ఎస్ నందు పిర్యాదు చేయడం జరిగింది. పిర్యాదు పై వివరాలు అన్నీ అమరావతి సి యం కార్యాలయం నుండి పిర్యాదు దారుడిని అడిగి స్వీకరించారు. తదుపరి చర్యలు తీసుకుని ఆ ఉద్యోగిపై భూ కబ్జా కేసు,నకిలీ పత్రాల సృష్టి కి 420 కేసు నమోదులు చేయించడానికి విశాఖ జిల్లా కలెక్టర్ కు పంపుతున్నట్లు సీఎం కార్యాలయం తెలిపింది. ఉక్కు యాజమాన్యము ను మోసగించినందుకు పిల్లా వరాహా విశ్వప్రసాద్ పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని రామ అప్పారావు డిమాండ్ చేశారు.

## ఫ్రెండ్షిప్ డే సందర్భంగా స్నేహితునికి చేయూత



**భీమునిపట్నం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని తమ చిన్న నాటి స్నేహితునికి ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి (ఫాబ్) తరపున ఆర్థిక సాయాన్ని అందజేశారు. భీమిలికి చెందిన షేక్ యాసిన్ ప్రైవేట్ వాహన డ్రైవర్ గా పనిచేస్తున్నారు. అతనికి గుండెకు సంబంధించిన సర్జరీ జరగడంతో పాటు, ప్రతీ నెలా మందులు వాడవలసి ఉండడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడని తెలుసుకున్న ఫాబ్ ప్రతినిధులు పదిహేను వేల రూపాయల సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తనని ఆదుకోడానికి ముందుకు వచ్చిన తన చిన్ననాటి స్నేహితులకు షేక్ యాసిన్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫాబ్ ప్రతినిధులు కాళ్ళ సన్నీ, ముసునూరి సూర్య శ్రీనివాస్, మారోజు గోపి, గుగ్గిళ్ళ సాయి, కట్టమూరి రమణరావు, కట్టమూరి అశోక్, విజ్జపు సత్యనారాయణ, పెంటపల్లి దేవానంద్ పాల్గొన్నారు.

# నేడు జీవీఎంసీలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం




**విశాఖపట్నం, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2025 సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. కావున, నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు, హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.

## మంత్రి నాదెండ్లకు ఘన స్వాగతం



**విశాఖపట్నం, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల,ఆహారం మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి, జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్, నాదెండ్ల మనోహర్‌కి విశాఖపట్నం విమానాశ్రయంలో జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు , దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు. ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో భాగంగా ఈరోజు విశాఖ నగరానికి రాష్ట్ర మంత్రివర్యులు విచ్చేసారని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రూరల్ అధ్యక్షులు పెందుర్తి ఎమ్మెల్యే రమేష్ బాబు ,ఎమ్మెల్యేలు విజయ్ , మాధవి , వివిధ హెూదాలలో ఉన్న జనసేన పార్టీ శ్రేణులు , వీర మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవం



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** స్నేహితుల దినోత్సవం సందర్భంగా గ్రామానికి చెందిన యువ వ్యాపారులు ఒకటై బిజినెస్ బెస్టీస్ క్లబ్ (బి.బి.సి) అనే సంఘాన్ని ఆదివారం ఏర్పాటు చేసి సంఘం ఆధ్వర్యంలో వైభవంగా స్నేహితుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు వినోదాత్మక ఆటలతో, కేక్ కట్ చేసి సరదాగా గడిపారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సభ్యులు జి.గౌతం, బి.శబరిష్ మాట్లాడుతూ.. యువత వ్యాపార రంగంలో చూపుతున్న చొరవ, నూతన ఆలోచనలతో ముందుకు సాగుతుండటాన్ని హర్షించదగిన విషయమని పేర్కొన్నారు. యువ వ్యాపారవేత్తలు తమ అభిప్రాయాలు, అనుభవాలు పంచుకుంటూ పరస్పరం అభివృద్ధి చెందేలా ఒక వేదిక కావాలన్నదే బి.బి.సి స్థాపన వెనుక ప్రధాన ఉద్దేశమని వారు తెలిపారు. యువతలోని నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేసేలా ఇలాంటి సంఘాలు అవసరమని గ్రామీణ అభివృద్ధికి వ్యాపార రంగంలో యువత పాత్ర అమూల్యమని వారంతా ఏకముగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు కె.రాజా, కె.భార్గవ్, మురళి, భాగ్యశేఖర్, సతీష్, శ్రవణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### ఉత్కంఠగా ఏసీఏ

# నామినేషన్ల ప్రక్రియ..



- మంగళగిరి క్రికెట్ స్టేడియంలో పలువురు నామినేషన్లు దాఖలు
- ఆగస్టు 11 నామినేషన్ల్ ఉపసంహరణ
- ఆగస్టు 16 న పోలింగ్.. అదే రోజు నా కౌంటింగ్..!

(మేజర్ న్యూస్, విశాఖ స్పోర్ట్స్)

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) 2025-2028 మధ్య జరుగనున్న ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఆదివారం సాయంత్రం 5 గం లతో ముగిసింది. ఈ నెల 16వ తేదీన జరగనున్న ఎన్నికల నేపథ్యంలో,ఆదివారం మంగళగిరిలోని క్రికెట్ స్టేడియంలో పలువురు నామినేషన్లు దాఖలు చేశారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి పదవికి రాజ్యసభ సభ్యులు శ్రీ సానా సతీష్ బాబు తన నామినేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారి నిమ్మగడ్డ రమేష్‌కుమార్‌కు సమర్పించారు. తన మద్దతుదారులు, అభిమానులు,స్నేహితుల నడుమ ఆయన స్టేడియానికి చేరుకుని నామినేషన్‌ను అధికారికంగా దాఖలు చేశారు. ఏసీఏ లో మిగిలిన పదవులకు నామినేషన్లు దాఖలు చేశారు. అధ్యక్ష పదవికి ఒక్క నామినేషన్ -కేశనేని శివనాథ్ అలియాస్ చిన్ని ఉపాధ్యక్షుడు పదవికి ఒక్క నామినేషన్ - బండారు నరసింహారావు కార్యదర్శి పదవికి ఒక్క నామినేషన్ - సానా సతీష్ బాబు ట్రెజరర్ పదవికి ఒక్క నామినేషన్ - దండమూడి శ్రీనివాస్ జాయింట్ సెక్రటరీ పదవికి రెండు నామినేషన్లు వేశారు. బి. విజయ్ కుమార్,బి. శ్రీనివాసరాజు ఒక్కొక్కరు నామినేషన్లు దాఖలు చేశారు. కౌన్సిలర్ పదవికి ఒక్క నామినేషన్ దండు గౌర్ విష్ణు తేజ్ నామినేషన్ల దాఖలు చేసినట్టు తెలిపారు.

## ఘనంగా పదవీ విరమణ సత్కారం

### పాల్గొన్న ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, ఆగష్టు 3, మేజర్ న్యూస్:** సుదీర్ఘ కాలం ఉపాధ్యాయులుగా,ప్రధానోపాధ్యాయులగా, బొబ్బిలి మండల విద్యాశాఖాధికారిగా విశేష సేవలు అందించి పదవి విరమణ చేసిన చల్ల లక్ష్మణరావు కు బొబ్బిలి మండల ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సత్కారానికి ముఖ్య అధితిగా హాజరైన ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు బేబినాయన (బేబీ నాయనా), జిల్లా విద్యాశాఖాధికారి, మాణిక్యం నాయుడు లు మాట్లాడుతూ వృత్తిలో నిబద్ధతతో చేసిన సేవలు సమాజంలో గుర్తింపు నిస్తాయన్నారు అనంతరం ఎంఇఒ దంపతులను ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోహన్ రావు, తిరుపతి నాయుడు, జె సి రాజు, విజయ గౌరీ, జోగరావు తవిటి నాయుడు, ప్రవీణ్ కుమార్, జోగినాయుడు,ఎంఇఒ లు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొని ఘనంగా సత్కరించారు.

# డ్రెయిన్లలో పూడికతీత పనులు త్వరితగతిన పూర్తి చేయాలి: గంటా



**విశాఖపట్నం, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** మధురవాడ, కొమ్మాది ప్రాంతాల్లో జాతీయ రహదారి పక్కన డ్రెయిన్ల లో మురుగు శుభ్రం చేసే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. ఆదివారం కాలువల్లో పూడికతీత పనుల ప్రగతిని పరిశీలించారు. డ్రెయిన్లు పూర్తిగా వ్యర్థ పదార్థాలతో నిండిపోవడం వల్ల పరిసర ప్రాంతాలు తీవ్ర దుర్గంధం వెదజల్లుతున్నాయి. స్థానిక కార్పొరేటర్ పిల్లా మంగమ్మ, ఆమె భర్త వెంకట్రావు డ్రెయిన్లు పూర్తిగా మురుగుతో నిండిపోయాయని కర్రతో శుభ్రం చేసే ప్రయత్నం చేశారు. జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రధాన డ్రెయిన్లలో అనేక ఏళ్లుగా పూడిక తీయకపోవడంతో మురుగు మేటలుగా పేరుకుపోయింది. వర్షం వచ్చినప్పుడు డ్రెయిన్ లో మురుగుతో కలిసి రహదారిపై పొంగి పొర్లుతోంది. ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో పూడికతీత పనులకు రూ.75 లక్షలు మంజూరు చేయించారు. అయితే నిత్యం విపరీతమైన ట్రాఫిక్ రద్దీ ఉండడంతో మురుగు తీసే పనులు వేగంగా జరగడం లేదు. జేసీబీ.. పొక్లేయిన్.. లతో మురుగు తీయాలన్నా ట్రాఫిక్ జామ్ అయిపోతుందని మాన్యువల్ గా శుభ్రం చేస్తున్నారు. దీంతో గంటా శ్రీనివాసరావు 7 వ వార్డు పరిధిలో జరుగుతున్న డ్రెయిన్ లను చూశారు. జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మితో ఫోన్ లో మాట్లాడారు. పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని.. కాంట్రాక్టర్ ను, అధికారులను సోమవారం సమావేశపరచాలని చెప్పారు. నిర్దేశిత గడువులోగా మురుగు తొలగించాలని ఆయన పేర్కొన్నారు.

## అండర్ 19 చెస్ టోర్నమెంట్



**విజయనగరం టౌన్, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** స్థానిక కొత్త అగ్రహారంలో గల సుజాత జూనియర్ కాలేజీలో శ్రీ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఆదివారం జిల్లాస్థాయి అండర్ 19 చెస్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ చెస్ టోర్నమెంట్ కి సుమారుగా నూట ఇరవై మంది (120 )పైచిలుకు క్రీడాకారులు జిల్లా వ్యాప్తంగా హాజరవడం జరిగింది. బాలబాలికలకు వేరువేరుగా పోటీలు నిర్వహించడం జరిగింది. శ్రీ చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి . ఎ.రావు మరియు శ్రీమతి మంగవేణి సర్కిల్ ఇన్స్పెక్టర్ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. అండర్ 19 బాలుర విభాగం నుండి మొదట నాలుగు స్థానాల్లో అలాగే అండర్ 19 బాలికల విభాగంలో నలుగురు బాలికలు 8 , 9 తేదీల్లో కర్నూల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అవటం జరిగింది ఎంపిక కాబడిన క్రీడాకారుల వివరాలు కింద తెలియజేయడం జరిగింది. ఇతర క్యాటగిరిలో అండర్ 9, అండర్ 11 అండర్ 13 అండర్ 15 బాల బాలికలకు ప్రత్యేకంగా బహుమతులు ఇవ్వడం జరిగింది. ప్రత్యేక బహుమతులు పొందిన క్రీడాకారులు వివరాలు కింద పొందుపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా శ్రీ చెస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ బి. ఎ .రావు , ముఖ్య అతిథులు శ్రీమతి మంగవేణి సర్కిల్ ఇన్స్పెక్టర్ , చీఫ్ ఆర్బిటర్ శ్రీ మణిరత్నం మరియు ఇతర ఆర్బిటర్స్ అర్చన , శ్రీనివాస్ , సైదా బేగం ప్రసాద్ టోర్నమెంటు డైరెక్టర్ %=.ఎ%.తిరుపతి రావు , కళాశాల అధ్యాపకులు ఆనంద్, విజయ్, సాయి, సంధ్య, ఉమ, చంద్రయ్య, ఉషారాణి , క్రీడాకారుల తల్లి దండ్రులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# విఆర్ఎస్ ప్రాజెక్టు ద్వారా సాగునీరు విడుదల చేసిన మంత్రి సంధ్యారాణి



**మక్కువ, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రాజెక్టు ఆధునీకరణ చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర గిరిజన , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. ఆదివారం సాయంత్రం వెంగళరాయ సాగర్ ప్రాజెక్టు ద్వారా ఖరీఫ్ సీజన్ కు సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గుల్ల వేణుగోపాలనాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రాజెక్టు మరింత ఆధునీకరణ చేపట్టి చివరి ఆయకట్టు వరకు తాగునీరు అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని ఆమె తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్ కు రైతులు సాగునీరు సక్రమంగా అందించాలన్న సంకల్పంతో కోటి 26 లక్షల 83 వేల రూపాయలు ఎస్ డి ఎఫ్ నిద్రతో 24 పనులు ఆమె తెలిపారు. అలాగే 2025 - 26 సంవత్సరానికి గాను ఓఎం నిధులతో 72 లక్షల 94 వేల రూపాయలతో 18 చోట్ల కాల్వల మరమ్మతు పనులు చేపట్టి రైతులకు సమృద్ధిగా సాగునీరు అందిస్తున్నట్టు ఆమె తెలిపారు. ఇందులో భాగంగా ప్రధాన కాలువలతో పాటు ఉపకాలవల్లో పిచ్చి మొక్కలు పూడికలు తొలగించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కుడి ప్రధాన కాలువ ద్వారా 306 క్యూసెక్కులు , ఎడమ ప్రధాన కాలువ ద్వారా 193 క్యూసెక్కులు నీరు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులతో పాటు మక్కువ మండలానికి చెందిన అనేక శాఖ అధికారులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించిన ఎస్సై రాజేష్



**సీతానగరం, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలం అప్పయ్యపేట జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీలు చేయడంతో పాటు వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఎస్సై ఎం రాజేష్ కనిపించారు. ఈ మేరకు ఆయన వాహనదారులతో మాట్లాడుతూ వాహనదారులకు మరియు ప్రజలకు రహదారి భద్రత నియమాల కోసము ప్రస్తుతం జరుగుతున్నటువంటి సైబర్ నేరాలు పైన . వాటి బారిన పడకుండా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల కోసము ప్రస్తుతం యువత మాదకద్రవ్యాల బారిన ఎక్కువ పడటం వల్ల వాటి నివారణ చర్యలకు తీసుకోవలసిన జాగ్రత్త . 1930 యొక్క ప్రాముఖ్యత కోసం అదే విధంగా మహిళల పట్ల జరుగుతున్న నేరాలు నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు కోసము అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీతానగరం అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ డి లక్ష్మణరావు . హెడ్ కానిస్టేబుల్ తిరుపతిరావు . కానిస్టేబుల్ నరేంద్రబాబు . సురేష్ పాల్గొన్నారు.




## గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం



**గరుగుబిల్లి, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** మండలకేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు ఆదివారం చదవడం మాకిష్టం కార్య క్రమంను నిర్వహించారు. ఈసంద ర్భంగా శాఖా గ్రంథాలయం నిర్వా హకులు నల్ల మధుసూదనరావు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో విద్యార్థులకు ఉపయోగపడే పలురకాల పుస్తకాలు ఉన్నాయని వీటిని చదువుకోవాలని కోరారు. పోటీ పరీక్షలకు ఉపయోగ పడే పుస్త కాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గ్రంథాలయములో జిల్లాగ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు నిర్వహిస్తున్న చదవడం మాకిష్టం కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించడంతో పాటు విద్యా ర్థులకు ఆటలపోటీలు తోపాటు చదువుపై ఆసక్తి కలిగించేలా పలు కార్యక్రమాలు నిర్వ హించడం జరిగిం దన్నారు.ప్రస్తుతంనిర్వహించిన చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొ న్నారని గ్రంథాలయం నిర్వాహకులు మధుసూదనరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఉన్న అన్ని తరగతుల ప్రజలను మోసగించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని మాజీ ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి పట్టారు. గుమ్మలక్ష్మీపురం మండలం, చినగీసాడ పంచాయతీ, నోంద్రుకోన గ్రామంలో బాబు షూరిటీ బిమోసం గ్యారంటీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న పనులు కన్నా ప్రచారమే ఎక్కువ అని అన్నారు. అన్ని రకాల ప్రజలను వంచించి మోసగిస్తుందని అన్నారు. త్వరలోనే ఈ కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధీనమయ్య, వైస్ ఎంపీపీ లు శేఖర్, లక్ష్మనరావు, వైసీపీ నాయకుడు గిరిబాబు, నిమ్మక గోపాల్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు రైన్ కోటు, ప్రసాదం పంపిణీ



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి బాబా 100 వ బర్తడే సందర్భంగా జియమ్మవలస, అప్పన్న దొర వలస, బొమ్మిక పరిసర ప్రాంతం లో వరి పొలాలలో వరి నాట్ల నాటిన కూలీలకు రైన్ కోటు, స్వామి ఫోటో, మరియు స్వామి ప్రసాదం లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 200మంది రైతులకు వాటిని పంపిణీ చేశామని పలువురు ఒత్తులు తెలిపారు. ఈ కార్యక్రమం జిఎం అలస సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.జే. మోహన్, బొమ్మిక బడే వెంకటనాయుడు,జియమ్మవలస సాయి భక్తులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి



**సీతానగరం, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగించే ఆలోచనలు విరమించుకోవాలి, చార్జీలు పేరుతో వినియోగదారులపై మరింత భారాలు వేయొద్దని, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు రెడ్డి వేణు, రెడ్డి ఈశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్మార్ట్ మీటర్ల ప్రమాదాన్ని, చార్జీల పెంపు భారాన్ని వివరిస్తూ మండలంలో అంటి పేట, రెడ్డి వాని వలస, రామవరం, కాసయ్య పేట . మండల కేంద్రంలోని హడ్కో కాలనీ,బుడ్డిపేట గ్రామాల్లో ప్రసారం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి వేణు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం మోడీ ఆదేశాలకు తలొగ్గి కార్పొరేట్ యజమాని ఆదానికి 25 ఏళ్ళు పాటు 7వేల మెగా వాట్స్ సోలార్ విద్యుత్తు కొనుగోలుకు ఒప్పందం చేసుకుందని, కానీ గత ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలయ్యింది, ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజలపై వేస్తున్న విద్యుత్ బారాలను నిరసిస్తూ స్మార్ట్ మేటర్ ను బిగిస్తే బద్దలు కొట్టండి మీకు నేను అండగా ఉంటానని స్వయంగా నారా లోకేష్ పిలుపునిచ్చారని, నేడు అందుకు విరుద్ధంగా గత ప్రభుత్వ విధానంలోనే నేటి కూటమి ప్రభుత్వం నడుస్తుందని విమర్శించారు, ఆదాని స్మార్ట్ మీటర్లు బిగించడానికి ఎవరైనా వస్తే ప్రజలందరూ స్మార్ట్ మీటర్ల బిగించడాన్ని వ్యతిరేకించాలని, ఈనెల ఆగస్టు 5న పార్వతీపురం జిల్లా కేంద్రంలో విద్యుత్ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా జరుగు ధర్నా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సూర్యాపీఠంలో ఘనంగా విశ్వశాంతి మంత్ర హోమం



**పార్వతీపురం, ఆగస్టు 3, మేజర్ న్యూస్ :** పార్వతీపురం సూర్యా పీఠం లోఘనంగా విశ్వ శాంతి మంత్ర హెూమం లు జరిగాయి. శ్రీ వేమ కోట నరహరి ఆధ్వర్యం లో జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ సూర్య పీఠంలో సప్త సూర్య నమస్కారములు సౌర హెూమము సుదర్శన హెూమము భాగ్య సూక్త, మేధాసూక్త, సర్పసూక్త, నీళా సూక్త, సూర్య అథర్వశీర్ష హెూమము ఆదిత్య పంచాయతన క్షీరాభిషేకం మరియు మిత్ర రవి సూర్య భాను ఖగ పూష హిరణ్యగర్భ మరీచి ఆదిత్య సావిత్ృ అర్క భాస్కర దేవతలకు పూజలు జరిగాయి నవనాగ అర్చన మహాసౌర, నవగ్రహ హెూమములు విశ్వశాంతి మంత్ర హెూమములు బ్రహ్మశ్రీ శ్రీ వేమకోటి నరహరి శాస్త్రి అధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో వేమకోటి వివేకానంద్, జా.సూ.శర్మ, దా.ఉమా శర్మ, మా.ఆదిత్య శర్మ, హర్ష శర్మ, కేశవ శర్మ, సంతోష్ శర్మ, దివాకర శర్మ, టి.అర్.కె. శర్మ, ధరణీ శర్మ వైదిక సహకారం అందించారు.




## నేడు ఉల్లిభద్రలో ముఖ ద్వారం ప్రారంభం



**గరుగుబిల్లి, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామ ప్రారంభంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన ముఖ ద్వారము (ఆర్చి)ను కురుపాం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మరియు మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు పాముల పుష్ప శ్రీవాణి సోమవారం ప్రారంభించ నున్నారు.గ్రామం ప్రారం భంలో ముఖద్వారము (ఆర్చి) ను శెట్టి అప్పలస్వామినాయుడు జ్ఞాప కార్థం వారి కుమారులు నిర్మించడం జరిగిందని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు తెలిపారు.ఈమేరకు ముఖద్వారంను మాజీ ఉప ముఖ్య మంత్రి వర్యులు పాముల పుష్ప శ్రీవాణి ప్రారంభించనున్న నేపధ్యంలో మండలానికి సంబంధించిన వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు హాజరు కావాలని వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు కోరారు.

## బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ ఇంటింటికి వంచన కార్యక్రమం: జోగారావు



**పార్వతీపురం, ఆగస్టు 3, మేజర్ న్యూస్ :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు పార్వతీపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ సారధ్యంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ ఇంటింటికి వంచన కార్యక్రమం ఆదివారం పార్వతీపురం పురపాలక సంఘం దుగరాజు పేట ప్రాంతం పరిధిలో గల 2వ & 28వ వార్డులలో వైఎస్ చైర్ పర్సన్ కొండపల్లి రుక్మిణి, వార్డుల ఇంచార్జిలు రెడ్డి రవి, సిరిపురపు ప్రకాష్, మజ్జి నాగమణిల ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఏ విధంగా మోసం చేసింది అన్న వైనాన్ని ప్రజలకు వివరించడం జరిగింది. అనంతరం 28వ వార్డు చిన దేవరవీధి కాలనీలో స్థానిక ప్రజల సమక్షంలో ప్రజా ప్రతినిదులు, నాయకులుతో కలిసి మాజీ ఎమ్మెల్యే జోగారావు సమావేశమై ప్రజలకు కూటమి ప్రభుత్వం పాలనలో జరిగిన అన్యాయాన్ని, హామీల అమలు చేయకుండా మోసగిస్తున్న వైనాన్ని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్ కొండపల్లి రుక్మిణి, వార్డుల ఇంచార్జిలు రెడ్డి రవి, సిరిపురపు ప్రకాష్, మజ్జి నాగమణి, ఆల్తి విజయలక్ష్మి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి పోల సత్యనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు సర్విసెట్టి శ్రీనివాసరావు, పట్టణ ఉపాధ్యక్షులు కౌన్సిలర్ సభ్యులు సువ్వాడ లావణ్య, వై త్రినాథ, నిమ్మకాయల సుధీర్, వండాన నేతాజీ, రాష్ట్ర జిల్లా మరియు నియోజకవర్గ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యదర్శులు దేవుపల్లి నాగరాజు, గండి భాగ్య లక్ష్మీ, సుంకరీ అనిల్, కాగాన ప్రకాష్, కోరాడ శేఖర్, ముగడ జగన్మోహన్ రావు, వైసిపి సీనియర్ నాయకులు అల్తి విజయలక్ష్మి, గండి లక్ష్మీ, గండి ప్రభావతి, చింతగడ లక్ష్మీ, బోను ఆదినారాయణ, రెడ్డి రవి, బుగత రాజు, బత్తుల శ్రీనివాసరావు, బత్తుల నాగేష్, డి గురు మూర్తి, ఏస్ చంద్ర, బొంగు సురేష్, కోరాడ చిట్టి, పతిగుళ్ళ రాము, రమణ, సారికి ఉమాదేవి, పి రాధ, శుభలేఖ శ్రీను, దీవిలీ ఉమామహేశ్వరరావు, రెడ్డి, బడే గౌరీ నాయుడు, బొత్స భాస్కరరావు, దనాన ప్రకాష్, రాంబాబు, రాగోలు శంకరరావు, అలజంగి జితేంద్ర, పాతీవాడ గోవింద, చింతాడ రాజేష్, జి గాయత్రి, పాత గౌరీ శంకరరావు, పెందుర్తి బాలబాబురావు, ఎలగాడ లక్ష్మీనారాయణ, ఎద్దు రవి, బొడ్డూరు గంగరాజు, బొమ్మాళ గణపతి, పళ్ళెం జనార్ధనరావు, ఇతర పట్టణ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు, పెద్దలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 7న వానప్రస్తాశ్రమం ప్రారంభం



**గరుగుబిల్లి, ఆగస్టు 3, మేజర్ న్యూస్:**ఉత్తరాంధ్రలో చిన తిరుపతి గా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 7వ తేదీ నుంచి వానప్రస్తాశ్రమంతో పాటు అన్నప్రసాద సత్రం, మరియు గోవిం దం గోశాలను ప్రారంభించడం జరుగుతుందని తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ ప్రధాన కార్య దర్శి డాక్టర్ డొల్లు పారినాయుడు తెలిపారు.ఈమేరకు ఆదివారం తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు.వాన ప్రస్తాశ్రమంతోపాటు,అన్నప్రసాద సత్రం మరియు గోవిందం గోశాలను ఉదయం 9 గంటలకు ప్రారంభిం చడం జరుగుతుందని డాక్టర్ పారినాయుడు పేర్కొన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్వతిపురం మన్యం జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, వ్యవసాయము మరియు సహకార శాఖ మాత్యులు కింజరాపు అచ్చం నాయుడు హాజరుకానున్నారని చెప్పారు.అదేవిధంగా విశిష్ట అతిధు లుగా గిరిజన సంక్షేమము మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యు లు గుమ్మడి సంధ్యారాణి హాజరవు తారని తెలిపారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి సహాధ్యక్షులుగా కురుపాం నియోజకవర్గ%శీ% శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి వ్యవహరించ నున్నారని పేర్కొన్నారు.ఈప్రారం భోత్సవ కార్యక్రమానికి తోటపల్లి టెంపుల్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ సభ్యులతోపాటు,దాతలు, భక్తులు, హాజరుకావాలని డాక్టర్ పారినాయు డు కోరారు.

## కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం

### జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడు, వైకాపా కన్వీనర్ అచ్యుతరావు



**గరుగుబిల్లి, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చేందుకు ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫల మయ్యిందని ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూ జీనాయుడు అన్నారు.రాష్ట్ర వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై యస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుత రావు ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని చిలకాం,దత్తి వలస,తదితర గ్రామాల్లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం లో భాగంగా ప్రచారం నిర్వహించా రు.ఈసందర్భంగా ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడుతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు, వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిలి గౌరు నాయుడు,తెర్లి ఎల్లంనాయుడు, ద్వారపురెడ్డి త్రినాథనాయుడు,గుల్ల శివున్నాయుడు, ఏగిరెడ్డి కృష్ణంనా యుడు, గేదెల శ్రీరామ్మూర్తి, చింతల ఉమాశంకర్, సన్యాసి,బొబ్బిలి వెంకటదామోదరరావు, గుంట్రెడ్డి చంద్రశేఖరరావు, దాసరి సారధి నాయుడు, దాసరి సత్యంనాయుడు, తదితరులు ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం 14 నెలల పాలనలో సూపర్ సిక్స్ హామీలు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనం తరం ఆయా గ్రామాలలో జరిగిన సమా వేశంలో ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్తు చైర్మన్ బాపూజీనాయుడు మాట్లాడుతూ అర్హులైన చాలా మందికి పింఛన్లు, పక్కాగృహాలు మంజూరు కాలేద న్నారు.మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుత రావు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు.ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు వైఫల్యాలపై వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలిచి పోరాడుతుంద న్నారు. అదే విధంగా ప్రజల పక్షాన నిలిచి కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే బాధ్యత ప్రతిపక్షంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకులకు ఓరియంటేషన్ తరగతులు



**పార్వతీపురం, ఆగస్టు 3, మేజర్ న్యూస్ :** ఈ విద్యా సంవత్సరం నుండి మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థులకు సిలబస్, ప్రశ్నాపత్రాల కూర్పు మరియు వివిధ గ్రూపుల సబ్జెక్టు కాంబినేషన్ల మార్పు లాంటివి చోటు చేసుకున్న సందర్భంగా అధ్యాపకులను సంసిద్ధం చేయడాని, తదనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడానికి గాను ఇంటర్ విద్య డైరెక్టర్ డా.కృతికా శుక్లా ఆదేశాలమేరకు ఓరియంటేషన్ తరగతులను పార్వతీపురం మన్యం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి వై. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఈరోజు ప్రారంభించడం జరిగింది. ఈ తరగతులు ప్రతీవారము చివరి పనిదినం నాడు జరుగుతాయి. మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సబ్జెక్టులలో వారానికి ఒక సబ్జెక్టు చెప్పున ఈ తరగతులు నిర్వహించబడతాయి. ఈ ప్రక్రియలో భాగంగా ఈరోజు పార్వతీపురం మన్యం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల మ్యాథ్స్ అధ్యాపకులకు పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓరియంటేషన్ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ ప్రారంభ సభలో డి ఐ ఈ ఒ మాట్లాడుతూ తరగతిగది బోధనా ప్రక్రియలను మెరుగుపరచడానికి సైన్స్ ఫ్యాకల్టీ సామర్థ్యాలను నిరంతరము అభివృద్ధి పరచడానికి ఈ కార్యక్రమము ఉద్దేశించబడింది అని వివరించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మారిన సిలబస్ ను విద్యార్థులకు చక్కగా బోధించే నైపుణ్యాలను అధ్యాపకులంతా అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ సభలో 14 జూనియర్ కళాశాలల గణిత అధ్యాపకులతో పాటు పార్వతిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల రాజు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన భాగవత సప్తాహం

### బ్రహ్మశ్రీ రామ్మోహనరావు మాస్టారు స్వగృహంలో కార్యక్రమం



**గరుగుబిల్లి, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మరియు భగవద్గీత ఉపాసకులు బ్రహ్మశ్రీ కంచుమోజు రామ్మోహన రావు మాస్టారు స్వగృహంలో శ్రీమద్ భాగవత సప్తాహము మరియు సప్త మ నవకుండి గాయత్రి మహా యజ్ఞ కార్యక్రమాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఆదివారము నుంచి ఈ నెల 9వ తేదీ వరకు భాగ వత పారాయణంతో పాటు సత్సం గం ప్రవచనములు తదితర కార్యక్ర మాలు నిర్వహించనున్నారు.శ్రీమద్ భాగవత సప్తాహము మరియు సప్తమ నవకుండి గాయత్రీ మహా యజ్ఞ కార్యక్రమం ప్రారంభం సంద ర్భంగా భాగవత సప్తాహము,రుద్రా భిషేకం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీనివాసానంద స్వామీజీ తోపాటు శ్రీసర్వమంగళదేవి పీఠాధిపతి బ్రహ్మశ్రీ మురపాక కాళిదాసుశర్మలు భక్తులను ఉద్దేశించి అను గ్రహ భాష ణం చేశారు.భాగవత సప్తాహం కార్య క్రమంలో భాగంగా ప్రతిరోజు సాయం కాలం 6 గంటల నుండి రాత్రి 8 గంట ల వరకు శ్రీకృష్ణ లీలామృతం దశమ స్కంధముపై డాక్టర్ రాంప్రసాద్ సాహూ ప్రవచించనున్నారని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మరియు భగవద్గీత ఉపాసకులు కంచుమోజు రామ్మోహ నరావు మాస్టారు తెలిపారు.అదే విధంగా 9వ తేదీన ముగింపు సంద ర్భముగా నవకుండి గాయత్రి మహా యజ్ఞం కార్యక్రమమును ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తు న్నామని రామ్మోహనరావు మాస్టారు వెల్లడించారు.

## కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి ,సంక్షేమ రెండు కళ్ళు

### టీడీపీ పార్టీ నాయకులు రౌతు వేణుగోపాల్ నాయుడు. పెంట సత్యం



**సీతానగరం ఆగస్టు 3 మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వానికి రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళని టిడిపి మండల పార్టీ నాయకులు రౌతు వేణుగోపాల్ నాయుడు. పెంట సత్యం అన్నారు ఈ మేరకు జోగంపేట టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బొమ్మినేని లక్ష్మణరావు ఇంటిదగ్గర ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రధాన మోడీ 2వేల రాష్ట్ర ప్రభుత్వం 5వేల రూపాయలు కలిపి రైతుల ఖాతాలోకి వేయడం జరిగిందని . కష్టించిన రైతులకు అన్నదాత సుఖీభవ మేలు చేకూర్చుతుందని. ఎన్నికల హామీలల్లో భాగంగా సూపర్ సిక్స్ లో ఐదు పథకాలు అమలు చేయడం జరిగిందని ఉచిత ఇసుక. మూడు వేల రూపాయల పింఛన్ ను 4వేల రూపాయలకు పెంపు అలాగే దివ్యాంగులకు 6వేల పింఛను ఇలా పలు రకాల పింఛన్లు నగదు పెంచడం. గృహిణిలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్. కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ తల్లికి వందనం అందజేయడం. రానున్న ఆగస్టు 15 నుండి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచితప్రయోజన అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని. ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఇవ్వని వాటిని కూడా అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధపడుతుందని ప్రభుత్వం వచ్చిన వెంటనే ఎమ్మెల్యే బోనలు విజయ్ చంద్ర ఆధ్వర్యంలో ప్రతి గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడానికి పెద్ద పీఠం వేస్తు గ్రామాలలో సిసి రోడ్లు మురుగు కాలువల నిర్మాణం చేపట్టామని ఐదు సంవత్సరాల నుండి గుంతలు ఏర్పడిన గోతులు పుర్చడం వంటి కార్యక్రమాలు కూడా చేయడం జరిగిందని. ఎమ్మెల్యే ని విమర్శించే ప్రతి ఒక్కరికి తగిన రీతిలో బుద్ధి చెప్పడం జరుగుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పెదబోగిల మేజర్ పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ కంకణపల్లి అరవింద్. తేలు శేఖర్. బుడితి శీను. పైల నాగభూషణ్. జెసిబి సత్యనారాయణ తోపాటు పలువురు టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగదీష్ మాస్టారి సేవలు శ్లాఘనీయం



**పార్వతీపురం, ఆగస్టు 3, మేజర్ న్యూస్ :** గరుగుబిల్లి మండలం ,ఉల్లిభద్ర జెడ్పీ హైస్కూల్ లో, పి ఎస్ స్కూల్ అసిస్టెంట్ గా, డొంకాడ జగదీశ్వర్ ప్రసాద్ పనిచేస్తూ, జూలై 31న పదవీవిరమణ చేశారు. ఈమేరకు ఆదివారం పార్వతీపురంలోఉన్న సి.ఎస్. ఎన్ వేదికలో , పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సహోపాద్యాయులు, బంధువులు,స్నేహితులు, ఈ కార్యక్రమంలో పాల్గొని, జగదీష్ మాస్టారి సేవలను కొనియాడారు. సుమారు 40 ఏళ్లుగా ఆయన ఉపాధ్యాయ వృత్తిలో వివిధ పాఠశాలల్లో పనిచేసి, ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులకు ,విద్యాబుద్ధులు చెప్పి,వారిని ఉన్నత స్థాయిలో ఉండేలా ,వారి భవిష్యత్ కు బాటలు వేశారని అన్నారు. ఈ సందర్భంగా జగదీష్ మాస్టారికి,వారి సతీమణికి, శాలువాలతో,పుష్ప గుచ్చాలు అందించి ఘనంగా నిర్వహించారు. ఇంతమంది సమక్షంలో తనకు గౌరవించిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానని జగదీష్ మాస్టారు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉనికి కాపాడుకోడానికే వైసీపీ అసత్య ప్రచారాలు: కిమిడి



**చీపురుపల్లి ఆగస్టు 3 మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వైసీపీ నాయకులకు కనిపించకపోవడం దారుణమని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున విమర్శించారు. చీపురుపల్లిలో ఆయన నివాసంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలు హామీలు ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నామని, ఇవేవీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకి, జిల్లాకు చెందిన వైసీపీ నాయకులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. వైసీపీ నాయకులు ఉనికిని కాపాడుకోవడానికి ప్రజల్లోకి వచ్చి అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. వైసీపీ నాయకుల మాటలను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్న విషయాన్ని గుర్తించుకోవాలని సూచించారు. కూటమి అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 80 శాతం ఎన్నికల హామీలను అమలు చేశారన్నారు. పింఛను వెయ్యి రూపాయలు పెంచడానికి వైసిపి ప్రభుత్వానికి ఐదేళ్లు పట్టిందని, కుటమి అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక్క సంతకం తోనే అమలు చేసి చూపించారన్నారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో సంక్షేమ పథకాలపై హామీలు ఇవ్వకపోయినా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేదని, దీన్ని వైసిపి నాయకులు గుర్తించాలని హితవు పలికారు. సంక్షేమ పథకాలు కోసం కాకుండా మంచి పరిపాలన కావాలని, మద్యం, ఇసుక అవినీతి ఉండకూడదని, శాంతిభద్రతల పరిరక్షణ ఉండాలనే భావనతోనే రాష్ట్ర ప్రజలు కూటమికి అధికారమిచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం తల్లికి వందనం కుటుంబం లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి వర్తింపు చేసిందని, అన్నదాత సుఖీభవ పథకం అమలు చేశామని, అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించామని తెలిపారు. ఈ నెలలోనే మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేస్తున్నామని వివరించారు.

## గిరిజనుల సాగులో ఉన్న భూముల్లో పార్కు నిర్మాణం పేరిట దౌర్జన్యాలు చేయడం అక్రమం

### సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ



**రామభద్రపురం, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** దశాబ్దాలకాలం నుంచి గిరిజనుల సాగులో ఉన్న భూములను స్వాధీనం చేసుకొని ఎంఎస్ఎంఈ పార్కు నిర్మాణం పేరుతో గిరిజనులపై దౌర్జన్యం చేయడం ఎంతవరకు సమంజసమని సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ ప్రశ్నించారు. ఆదివారం కాకర్లవలస, కారేడువలస గ్రామాలకు చెందిన గిరిజనులతో చర్చించారు. అధికార పార్టీ యంత్రాంగం దిగివచ్చే వరకు సీపీఎం పార్టీ గిరిజనుల తరుపున అందడగా ఉంటామని, ఎటువంటి నిరాశ చెందకుండా ఉద్యమం కొనసాగించాలని కోరారు. ఈ ప్రాంతంలో ఉన్న సాగుభూములు అన్నింటికి పట్టాలు ఇచ్చేవరకు తాము గిరిజనులకు అండగా ఉంటామని తెలిపారు. గ్రామానికి దూరంగా ఉన్న ప్రాంతాల్లో రిజర్వు ఫారెస్టు భూమ ఎలు కేటాయింపు చేస్తామనడం దారుణమని మండిపడ్డారు. 2017లో ఇక్కడ భూములు కొనుగోలు చేసిన ఏపీఐఐసి సుమారు 8 సంవత్సరాలు అయినా భూములు ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. 2013 భూసేకరణ చట్టం అనుసరించి తిరిగి భూములకు ఈ సాగుభూములు అప్పగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా రెవెన్యూ యంత్రాంగం స్పందించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అంతవరకు సీపీఎం ఈ పోరాటాన్ని ఉదృతం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మండల కార్యదర్శి బలసా శ్రీనివాసరావు, గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు.

## పార్టీ కోసం కష్టపడిన వారికి ఎప్పటికైనా పెదవులు వరిస్తాయి

### జనసేన అభిమాని రమేష్‌కి బొబ్బిలి ఏఎంసీ డైరెక్టర్ పదవి



**బొబ్బిలి, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** ఏ వ్యక్తి అయినా పార్టీ కోసం పనిచేస్తే ఎప్పటికైనా పదవులు వరిస్తాయి. అందుకు ఉదాహరణ బొబ్బిలి పట్టణం నకు చెందిన మన లెంక రమేష్.ఈయనకు బొబ్బిలి వ్యవసాయ మార్కెటింగ్ లో ఏఎంసీ డైరెక్టర్ గా ప్రభుత్వం నియమించింది. ఈయన అప్పటి ప్రజా రాజ్యం నుండి ఇప్పటి జనసేనా వరకు ఎంత మంది ఎన్ని అవహేళనలు చేసినా కొణిదెల కుటుంబానికి కట్టు బానిసగా పనిచేయడం వల్ల ఈ పదవి వచ్చిందని రమేష్ స్నేహితులు, అభిమానులు శ్రేయోభిలాషులు తెలిపారు. రమేష్ కు పదవి రావడం పట్ల ఎమ్మెల్యే బేబినాయన, బొబ్బిలి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త గిరడ అప్పలస్వామి, కూటమి నాయకులు కి కృతజ్ఞతలు తెలిపారు.

### అధికారులందరూ

## సమన్వయంతో పని చేయండి

### మండల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా

### ఏఎంసీ చైర్మన్ పి.వి.వి గోపాల రాజు




**దత్తిరాజేరు, ఆగస్టు 3, మేజర్. న్యూస్:** ప్రజాప్రతినిధులను గౌరవిస్తూ, కూటమి నాయకులను సమన్వయ పరుస్తూ అధికారులందరూ పనిచేయాలని ఏఎంసి చైర్మన్ పివివి గోపాలరాజు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా ఈయన మాట్లాడారు. ఇటీవల నూతనంగా ఎన్నిక కాబడి సర్వ సభ్య సమావేశానికి తొలుత హాజరైన ఏఎంసీ చైర్మన్ పివిపి గోపాల రాజు, పిఏసిఎస్ చైర్మన్ వంగపండు అలివేణి లను గౌరవ సభ్యులు సాలువతో సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా తమకి బాధ్యతలు అప్ప చెప్పినందుకు రాష్ట్ర మంత్రి వర్యులు కొండపల్లి శ్రీనివాస్, కూటమి నాయకులకు అభినందనలు తెలుపుతూ, అలాగే గౌరవ సభ్యులందరూ సత్కరించినందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ గా నా వంతు బాధ్యతలు నెరవేరుస్తూ,మంత్రివర్యులు సహాయ సహకారాలతో దత్తిరాజేరు మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా మండలంలో9013 మంది రైతులకు 4 కోట్ల 13 లక్షలు వారి అకౌంట్లో జమ చేయడం జరిగిందని, అలాగే 8300 మంది రైతులకు పీఎం కిసాన్ పథకం ద్వారా 2వేలు రైతులు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. అర్హులైవుండి లబ్ది పొందని రైతులు గ్రీవెన్స్ ద్వారా పరిష్కరించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారిణి అనురాధ తెలిపారు. అలాగే శాఖ అధికారులు పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపీపీలు బమ్మిడి,అప్పలనాయుడు, మిత్తి రెడ్డి రమేష్ నాయుడు, సీనియర్ నాయకులు మంత్రి అప్పలనాయుడు, ఇన్చార్జ్ ఎంపీడీవో శివాజీ, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు సభ్యులు, పలువురు అధికారులు పాల్గొన్నారు

# పెద్దిపాలెంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం



**ఆనందపురం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం పెద్దిపాలెం గ్రామంలో ఆదివారం సాయంత్రం వైఎస్సార్సీపీ భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి మజ్జి శ్రీనివాసరావు నేతృత్వంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీకార్యక్రమం నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు గ్రామీణ ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. గత 14 నెలలుగా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని, సూపర్ సిక్స్ పేరుతో ప్రకటించిన పథకాలు అమలు కాలేదన్నారు. కొత్త పింఛన్లను మంజూరు చేయలేదని, ప్రజలకు ఇవ్వాల్సిన హామీలన్నీ నెరవేరకపోవడం వల్ల వారిలో అసంతృప్తి పెరిగిందని పేర్కొన్నారు. ప్రజల్లో అవగాహన పెంచే ఉద్దేశ్యంతో కరపత్రాలు పంపిణీ చేస్తూ, వైఎస్సార్సీపీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి నిజాలను తెలియజేస్తున్నారని అన్నారు. సంపద సృష్టి పేరుతో రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచుతున్నారని ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ వైఎస్సార్సీపీ ప్రజల పక్షాన నిలుస్తుందని, అధికార సంబంధం లేకుండానే ప్రజాసంకల్ప యాత్రలా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కోరాడ వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షులు బంక సత్యం, వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్ రెడ్డి శ్రీనివాసరావు, వైసిపి వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, వైస్ ఎంపీపీ పాండ్రంగి శ్రీను, బొట్ట రామకృష్ణ, మరుపల్లి చిన్నయ్య పాత్రుడు, చిన్న రామారావు సర్పంచ్ భావిశెట్టి భారతమ్మ, రాజు, శంకర్, సర్పంచ్ షిణగం అప్పలరాజు, పాండ్రంకి అప్పారావు షిణగం దామోదర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేస్తున్న కూటమి ప్రభుత్వం

### వైయస్సార్ పార్టీ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు





**పద్మనాభం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం మద్ది గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో ఆదివారం పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజల వద్దకు చేరవేయాలని, అలాగే ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిపై పోరాటం చేయాలని దృఢ సంకల్పంతో పద్మనాభం మండలంలో మద్ది గ్రామం నుండి బాబు షూరిటీ మోసం గ్యారంటీ అని కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. క్రూటమి ప్రభుత్వం ఏర్పడడానికి అమలు కానీ సాధ్యం కానీ హామీలతో కల్లబొల్లి కబురులు చెబుతూ అమాయక ప్రజలకు నెరవేర్చని హామీలతో మోసం చేస్తూ అధికారంలోకి వచ్చిందని, ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ అనే పేరుతో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని అన్నారు .ఇప్పటివరకు ఒక రేషన్ కార్డు కూడా పేద ప్రజలకు ఇప్పించ లేకపోయిందని, బీసీలకు 50 సంవత్సరాలకే పింఛన్ ఇస్తానని హామీ ఇచ్చి పట్టించుకోలేదని, నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ఇప్పటివరకు ఒక ఉద్యోగం ఇవ్వకపోగా, అదే నిరుద్యోగులకు ఉద్యోగం వచ్చేంతవరకు కూడా నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇచ్చి నిరుద్యోగులను నట్టేట ముంచిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమని చెప్పి ఇప్పుడు ఏదో ఒక తారీఖున ఇస్తామని చెబుతూ దాటవేస్తున్నారని అన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ పేరుతో ప్రతి రైతుకు 20,000 ఇస్తానని చెప్పి ఒక ఏడాది పూర్తిగా ఇవ్వకుండా చేతులెత్తేసిందని తెలియజేశారు. పేద పిల్లలకు నాణ్యతలేని స్కూలు బ్యాగులు ఇచ్చి మాదే గొప్ప ప్రభుత్వం అని డప్పు కొట్టుకుంటున్నారని తెలియజేశారు. పరిపాలన చేయడం చేతకాక అవకాశం దొరికిన కాడికి అప్పులు చేస్తూ అమరావతి పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చే ప్రతి పథకం ఇస్తామని హామీ ఇచ్చి కనీసం 10% కూడా అమలు చేయలేదని తెలియజేశారు. ప్రతి ఒక్క వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజలలోకి తీసుకొని వెళ్లాలని తద్వారా మనం ఎంత నష్టపోయామో ప్రజలకు అర్థమవుతుందని అన్నారు . అనంతరం కార్యకర్తను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అధికారం ఉన్నా లేకున్నా నిత్యం ప్రజల మధ్య తిరగాలని, ప్రజల కోసం పనిచేయాలని వైఎస్ఆర్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క నాయకునికి దిశ, నిర్దేశం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన పద్మనాభం మండల ఎంపీపీ కంటుబోతు రాంబాబు మరియు వైయస్సార్ పార్టీ నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ కంటుబోతు రాంబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, భీమిలి ఎంపీపీ వాసు రాజు, ఆనందపురం జడ్పిటిసి కోరాడ వెంకటరావు, బుగత సత్యనారాయణ, స్థానిక సర్పంచ్ బుగత సన్యాసమ్మ, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## పవర్ గైస్ ఆధ్వర్యంలో

### 21 అడుగుల మట్టి వినాయక విగ్రహం ప్రతిష్టాపన



**గాజువాక, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** గాజువాక శంకర్ నగర్ లో పవర్ గైస్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా వినాయక నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఈ ఏడాది 21 అడుగుల మట్టి వినాయకుడిని ప్రతిష్టించనున్నారు. పవర్ గైస్ ఆధ్వర్యంలో జరిగే వినాయక నవరాత్రి ఉత్సవాలు ఈ ఏడాదితో 23 వ సంవత్సరానికి చేరుకుంటాయి. 11 రోజులపాటు ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. 12వ రోజు పెద్ద ఎత్తున ఉత్సవ వాతావరణం లో పలు సాంస్కృతిక కార్యక్రమాల నడుమ వినాయకుని నిమజ్జనం చేయనున్నారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్న సంతర్పణ చేయనున్నారు.

## ట్రిపుల్ శాండల్ శక్తితో సంతూర్

**విశాఖపట్నం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** సంతూర్ రాయల్ విప్రో వినియోగదారుల సంరక్షణ, కాంతి అనేది ఒక ప్రీమియం సంతూర్ పోర్ట్‌ఫోలియో కిందకి వస్తుంది. అది కొత్త ట్రిపుల్ సాండిల్ ప్యాక్ ని పరిచయం చేస్తూ దాని చర్మ సంరక్షణ రేంజ్ ని విస్తరించింది. ఈ లాంచ్ ని మీనాక్షి చౌదరీ అనే నటి టీ వీ కమర్షియల్ ద్వారా మద్దతుగా కనిపిస్తుంది.

ఈ కొత్త ఆఫర్ మూడు ఉత్పత్తులు అయిన సోప్, స్యండిల్ వుడ్ ఫేస్ ప్యాక్, సాన్డిల్ ఫేస్ కరీం ని ఒక దెగ్గరకి చేరుస్తుంది, మూడు దశల చర్మ సంరక్షణలో భాగంగా మెరుగైన పనితీరు ని అందిస్తూ చర్మ సౌందర్యాన్ని పెంచుతూ నల్ల మచ్చలను తగ్గిస్తుంది. ఎం ఎస్ పరిశోధన క్లినిక్ నిర్వహించిన క్లినికల్ అధ్యయనం ప్రకారం ఒక వారం రోజుల వాడుక తరువాత మెరుగైన మెరుగుదల చూశామని అని రెజిమెన్ వివరించారు. టాన్ తగ్గడం మాత్రమే కాకుండా నాలుగో వారంలో నల్ల మచ్చలు కుడా తగ్గి మంచి కాంతిని గమనించారు. ఈ ఫార్ములా ని డెర్మటాలజీ ప్రకారం టెస్ట్ చేశారు. ఇది అన్ని రకాల చర్మాల వారికి సరిపోతుంది.

## వంద శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్లపై సీఎం ప్రకటన చేయాలి

### ఆదివాసీ గిరిజన సంఘం నేత బాలదేవ్ డిమాండ్



**అరకులోయ, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** వంద శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే స్పష్టమైన ప్రకటన చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్ డిమాండ్ చేశారు. అరకులోయ మండల కేంద్రానికి అనుకొని ఉన్న పెదలబుడు మేజర్ పంచాయతీకి చెందిన శరభగుడ గ్రామంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివాసీ గిరిజన సంఘం జెండాను ఆయన ఆదివాసులతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్ మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీ ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఉద్యోగ,ఉపాధ్యాయ రిజర్వేషన్లపై,ఆదివాసీ స్పెషల్ డీఎస్సి పై ముఖ్యమంత్రి తక్షణమే ప్రకటన చేయాలన్నారు.అదేవిధంగా ఆదివాసీ షెడ్యూల్ ఏరియాలో 1/70 చట్టం,పెసా చట్టం, అటవీ హక్కుల చట్టాల్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన కోరారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అనంతగిరి, చింతపల్లి మండలాలకు చెందిన పెదకోట,గుజ్జలి, చిట్టంపాడు,ఎర్రవరం ప్రాంతాల్లోఆదాని,నవయుగ ప్రైవేటు కంపెనీలకు హైడ్రోపవర్ ప్రాజెక్ట్ నిర్మాణాలకు ఇచ్చిన జీవో నెంబర్ 51 అనుమతులు వెంటనే రద్దు చేయాలని పొద్దు.బాలదేవ్ డిమాండ్ చేశారు.హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు రద్దు చేయని పక్షంలో ఆదివాసులంతా ఒకే తాటిపైకి వచ్చి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల, గ్రామస్థాయిల నాయకులు కె. మగ్గన్న,ఆనంద్,గోపి,ప్రసాద్, పరశురాం,కళ్యాణ్,లక్ష్మణ్, రాజు,మహేష్, దేవ, స్వర్ణరాజ్, శివశంకర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# “రూటు మార్చిన” దేశం జిల్లా అధ్యక్షులు కలమట



**కొత్తూరు, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ తన రాజకీయ పంథా మార్చినట్లు కనపడుతోంది. పాతపట్నం దేశం టిక్కెట్ ఆశించి చివరి నిముషంలో దక్కక పోవడం తో తీవ్ర నిరాశకు గురై రాజకీయాలకు ఎడ మొఖం ఉంటూ వస్తున్నారు. కోల్పోయిన చోట వెతుక్కోవాలని పెద్దలు చెప్పియున్నారు. కలమట వంశీయులకు రాజకీయ బాటలు చూపిందే కొత్తూరు మండలం. గత ఏడాది జరిగిన రాజకీయ పరిణామాలు తర్వాత ఎవరో కొంతమంది తప్ప ,ఆయన అనుచరుల్లో ఎక్కువ శాతం కలమట రమణనుండి వీడి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు వెనుక నడుస్తున్నారు. పాతపట్నం నియోజకవర్గం లో జనాభా , మరియు ఓటర్లు బట్టి చూసిన కొత్తూరు మండలం చాలపెద్దది. అయితే ఇటీవల ఆయన ముఖ్య అనుచరులతో రాజకీయ సంప్రదింపులు జరుపుతున్నట్లు అత్యంత విశ్వాసనీయ సమాచారం. మళ్ళీ రాజకీయం గా బలపడేందుకు చర్యలు ముమ్మరం చేశారు.ముల్లును ముల్లు తోనే తీయాలన్న సిద్ధాంతం తోనే కొత్తూరు మండలం లో బలపడాలని కలమట నిర్ణయించినట్లు తెలిసింది. పాతపట్నం నియోజకవర్గం తో పాటు జిల్లా అధ్యక్ష పదవికి న్యాయం చేస్తూ పార్టీ పటిష్టత కృషి చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ నేపథ్యం లో ముఖ్యమంత్రి చంద్రబాబు, మానవ వనరులు శాఖ మంత్రి నారాలోకేష్, జిల్లా మంత్రులను తరచూ కలుస్తూ నియోజకవర్గ సమస్యలు తోపాటు జిల్లా సమస్యలు వారి దృష్టికి తీసుకొని వెళ్తున్నారని తెలిసింది. కొత్తూరు మండలంలో సుపరిపాలనలో తొలిఏడాది కార్య క్రమం వివిధ గ్రామాల్లో జరిపిన ప్రచారం విజయ వంతమైంది. ఇది ఇలా ఉండగా కొత్తూరు మండ లం వసప ఇసుక క్వారీలో పెద్ద ఎత్తున జరిపిన అక్రమ త్రవ్వకాలను నిలుపుదల చేయాలని రైతులు నిర్వహించిన ధర్నా కు జిల్లా అధ్యక్షులు కలమట మద్దతు తెలిపి ఇసుక అక్రమ త్రవ్వకాలు వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తే సహించేది లేదని తెలిపారు. ఈ ఘటన తర్వాత అధికార్లు క్వారీ మూసివేశారు. ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యలు సాధన కోసం తీసుకొంటున్న నిర్ణయాలు ఎంత వరకు ఫలిస్థాయో మరి వేచి చూడాల్సిందే.

# రక్తదాతలు ప్రాణదాతలతో సమానం

## కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



**ఆమదాలవలస, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** రక్తదాతలు ప్రాణదాతలతో సమానమని కృత్విక్ ఫౌండేషన్ ఫౌండర్ చిగురుపల్లి చిన్ను తెలిపారు. ఆమదాలవలస పట్టణంలో సువ్వారి కళ్యాణ మండపంలో కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ వినోద్ కిడ్స్ హాస్పిటల్ వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. మనిషి ప్రాణాలు నిలిపే రక్తం ప్రాణాపాయ స్థితిలో అందకా చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని, అటువంటి వారికి ఆపద సమయంలో ఈ రక్త నిల్వలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. రక్తం దానం చేసిన వాళ్లు దైవంతో సమానంగా భావించాలని పలువురు వక్తలు సూచించారు. అనుమానాలు, అపోహలకు పోకుండా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తాన్ని దానం చేయాలని సూచించారు. రక్తం దానం చేయడం వలన మానవుని దేహంలో శుద్ధి ఏర్పడి రక్త ప్రసరణ జరిగి ఆరోగ్యవంతంగా జీవించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఈ రక్తదాన శిబిరంలో 85 మంది యువకులు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ తాతయ్యలు, డాక్టర్ సిహెచ్ సుధాకర్, సిపాన హేమ మోహనరావు, నవ్య, కృష్ణ, దీప, బగాధి నేతాజీ, కృష్ణ, బమ్మిడి రాము, యశ్వంత్, వసంత్, విక్రమ్, ప్రశాంత్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు పదవీవిరమణ తప్పదు

**మెలియాపుట్టి, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదని.... అయితే వారు పనిచేసిన సమయంలో అందించిన సేవలే మంచి గుర్తింపు నిస్తాయని ఎంపీపీ రానా ఈశ్వరమ్మ అన్నారు. ఆదివారం మెలియాపుట్టి ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఎస్ .తిరుపతి రావు గురు వారం పదవీ విరమణ పొందారు. ఆదివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పదవీ విరమణ పొందిన తిరుపతిరావుకు ఎంపీపీ రాణా ఈశ్వరమ్మ ,పిఎసిఎస్ అధ్యక్షులు సలానమోహనరావు, ఎంపీడీవో పి. నరసింహ ప్రసాద్ ,తో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు.పలువురు మాట్లాడుతూ.....ఉద్యోగము అనేది ఒక బాధ్యత మాత్రమేనని ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన సమయం లో అందించిన సేవలే మంచి గుర్తింపునిస్తాయని పేర్కొన్నారు. పదవి విరమణ చేసిన తిరుపతిరావు తన ఉద్యోగ బాధ్యతలను ఎంతో బాధ్యతగా నిర్వహించారు అన్నారు. ఈకార్యక్రమంలో తాసిల్దార్ బి. పాపారావు, బై పోతు ఉదయ్ కుమార్, వైస్ ఎంపీపీ పాడి అప్పారావు, డిప్యూటీ ఎంపీడీవో. తారకేశ్వరి, ఏవో రాజేశ్వరి, ఏవో దానకర్ణుడు, ఎంఈఓ ఎస్ దేవేందర్ రావు, హౌసింగ్ ఏఈ గణేష్, నంబాల వెంకటరావు, నక్క బాబురావు, పి. జైముని రావు, కిరణ్, మురళి, శాంతి,ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.



# గురుకులంలో ఖాళీలు

**నందిగాం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** స్థానిక అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల /కళాశాలలో 6, 7, 8, 9వ తరగతుల్లోను మరియు ఇంటర్మీడియట్ ప్రథమ సంవతసరంలోను ఎస్సీ కేటగిరిలో ప్రవేశించేందుకు ఖాళీలు ఉన్నాయని ప్రిన్సిపాల్ బెలమన మంజుల ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ఎస్ సీ కేటగిరీ కి సంబంధించిన వాళ్ళు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు పాఠశాల/ కళాశాలను సంప్రదిం చాలని సూచించారు.

# పలాస కాశీబుగ్గ లయన్స్ క్లబ్‌కు ఉత్తమ అవార్డు



**పలాస, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ లయన్స్ క్లబ్ కు ఉత్తమ అవార్డు లభించింది.లయన్స్ జిల్లా 316 ఏ 2024 - 2025 సంవత్సరం అవార్డుల ప్రదమోత్సవం ఆదివారం విశాఖ పట్నం రామ్ నగర్ లయన్స్ హాల్ లో నిర్వహించారు.అధ్యక్షులుగా హనుమంతు.ఎండుదొర ,ప్రధాన కార్యదర్శి, కోశాధికారి గా టి.మాధవ రావు,నెమలిపురి అప్పారావు,సభ్యుల సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను అప్పటి గవర్నర్ ప్రొఫెసరు లయన్ ఎన్.వి.బి.ఎస్.ఎస్ ప్రసాద్,ప్రథమ గవర్నర్ కె.వి.సుబ్బరాజు,రెండవ గవర్నర్ లయన్ నున్నా శ్రీనివాస రావు అవార్డ్ ప్రదానం చేయగా క్లబ్ సీనియర్ సభ్యులు ఎల్.సి.ఐ.ఎఫ్ కోఆర్డినేటర్ లయన్ డా.తెప్పల కృష్ణమూర్తి స్వీకరించారు.జోన్ ఛైర్పర్సన్ లయన్ రోణంకి హిమాచలం కు ప్రత్యేక పురస్కారం అందజేశారు.

# పిఏసిఎస్ ద్వారా రైతులకు ఎరువుల అందిస్తాం



**మెలియాపుట్టి, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలంలోని కోసమాల పిఎసిఎస్ ద్వారా రైతులకు ఎరువులు అందించడం జరుగుతుందని కోసమాల పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు సలాన మోహనరావు అన్నారు. ఆదివారం మెలియాపుట్టి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రాణా ఈశ్వరి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందవద్దని రైతులకు పిఎసిఎస్ ద్వారా ఎరువులు , వ్యవసాయ రుణాలు అందించడం జరుగుతుందన్నారు. మండల సర్వసభ్య సమావేశంలో పలువురు అధికారులు ప్రగతి గురించి వివరించారు. తాసిల్దార్ బి.పాపారావు మాట్లాడుతూ ఆరు సబ్ డిపోలు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామని ఈ ప్రతిపాదనలు మంజూరు అయితే గిరిజన గ్రామాలకు సబ్ డిపోల ద్వారా రేషన్ సరుకులు అందించడం జరుగుతుందన్నారు. జాడుపల్లి ఎంపీటీసీ ప్రతినిధి కదంబల పైడిరాజు మాట్లాడుతూ జాడుపల్లి గ్రామంలో ఒక వ్యక్తి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకున్నారని దాన్ని వెంటనే రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలని కోరారు. అలాగే జాడుపల్లి గ్రామానికి చెందినవారు 100 మంది రేషన్ కొరకు పట్టుపురం గ్రామం వెళ్తున్నారని వారిని జాడుపల్లి రేషన్ డిపోకు మార్పు చేయాలని కోరారు. వ్యవసాయ శాఖ అధికారి ఎస్. దానకర్ణుడు మాట్లాడుతూ మెలియాపుట్టి మండలంలో అన్నదాత సుఖీభవ పథకం కింద 8 ,390 మంది రైతులకు 5 కోట్ల 70 లక్షల రూపాయలు నిధులు వారి ఖాతాలకు ప్రభుత్వం జమ చేసిందన్నారు. అలాగే కొన్ని కారణాలవల్ల అన్నదాత సుఖీభవ పొందని రైతులు అన్నదాత సుఖీభవ పొందుటకు సవరణలు చేసి ఈ నెల 30వ తేదీలోగా మరల రైతు సేవా కేంద్రాలలో నమోదు చేయించాలన్నారు. వ్యవసాయ శాఖఅధికారులు రైతులకు పూర్తిస్థాయిలో ఎరువుల సరఫరా చేయలేదని మాకనపల్లి సర్పంచ్ తనయుడు తాడేల రామరాజు, కరజాడ సర్పంచ్ పున్నయ్య, ఎంపీటీసీ ప్రతినిధి పోలాకి జై మునిరావు, వసుంధర ఎంపిటిసి ఎస్. చిట్టి ప్రశ్నించారు. ఈ కార్యక్రమములో ఎంపీడీవో పీ. నరసింహ ప్రసాద్, ఎంపీపీ ప్రతినిధి. బై పోతు ఉదయ్ కుమార్, వైస్ ఎంపీపీ పాడి అప్పారావు, డిప్యూటీ ఎంపీడీవో తారకేశ్వరి,ఏవో రాజేశ్వరమ్మ, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

## కేజీబీవీ టీచర్ల శిక్షణా తరగతులు ప్రారంభం



**అరకులోయ, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** మండలంలోని మాడగడ పంచాయతీకి చెందిన బోసుబెడలో గల గుడ్ మార్నింగ్ రిసార్ట్స్ వేదికగా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ)లో పనిచేస్తున్న సోషల్ స్టడీస్ సి ఆర్ టి ఉపాధ్యాయులు ఇన్ సర్వీస్ లకు ప్రత్యేక శిక్షణా తరగతులు ఆదివారం ప్రారంభమయ్యాయి.ఈ శిక్షణా తరగతులను ఆంధ్ర ప్రదేశ్ డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ సమగ్ర శిక్ష అల్లూరి సీతారామరాజు జిల్లా ఏపీసి డాక్టర్ స్వామినాయుడు ప్రారంభించారు.రెండో విడత కింద ప్రారంభమైన ఇన్ సర్వీస్ టీచర్స్ ట్రైనింగ్ (సిఆర్టి సోషల్ స్టడీస్)కార్యక్రమం ఈనెల 7వ తేదీ గురువారం వరకు కొనసాగుతుంది.వరుసగా ఐదు రోజులపాటు నిర్వహించే శిక్షణా తరగతుల్లో రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు, మన్యం,పల్నాడు,ప్రకాశం, బాపట్ల,ఎన్టీఆర్,విశాఖపట్నం, కాకినాడ,విజయనగరం, శ్రీకాకుళం,ఏలూరు జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో పనిచేస్తున్న సోషల్ స్టడీస్ సీ ఆర్ టి ఉపాధ్యాయులు ఇన్ సర్వీస్ పాల్గొంటున్నారు.శిక్షణా తరగతులకు హాజరవుతున్న 12 జిల్లాలకు చెందిన కేజీబీవీ ఉపాధ్యాయులకు ఉచితంగా భోజన,వసతి సౌకర్యం కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా సమగ్ర శిక్ష ఎపిసి డాక్టర్ స్వామినాయుడు మాట్లాడుతూ విద్యాబోధన మెలుకువలపై,నాణ్యమైన విద్యను అందించే విషయాలపై నిర్వహిస్తున్న సమగ్ర శిక్షణా తరగతులను కేజీబీవీ సోషల్ స్టడీస్ సీ ఆర్ టి ఉపాధ్యాయులు ఇన్ సర్వీస్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వంతల. త్రినాధరావు,జి సి డి ఓ కవిత, టీచర్స్ టూల్ పరిశీలకులు రమేష్,శైలజ,సిఆర్పి జి.వాసు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక పెన్షన్ పథకం

# వృద్ధులకు ఆర్థిక భరోసా

### లంబసింగి సర్పంచ్ శాంతి కుమారి



**చింతపల్లి, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** సామాజిక పెన్షన్ పథకం వృద్ధులు, వికలాంగు లు, వితంతువులకు ఆర్థిక భరోసా అని లంబసింగి సర్పంచ్ కొర్ర శాంతి కుమారి అన్నారు. ఆ పంచాయతీలో మంజూరైన నూతన పింఛన్ల ను మాజీ సర్పంచ్ కొర్ర రఘునాథ్ తో కలిసి ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఆ పంచాయతీ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కరణం బాబ్జి కి సర్పంచ్ శాంతి కుమారి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ మోహన్, మాజీ ఎంపిటిసి సభ్యుడు గిరిబాబు, పీసా కమిటీ కార్యదర్శి నాగరాజు, తెదేపా సీనియర్ నాయకుడు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు కిముడు లక్ష్మయ్య కూటమి పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## ఏ. ఎం. సి డైరెక్టర్లను అభినందించిన కూటమి నాయకులు



**నరసన్నపేట, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** నరసన్నపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ఆదివారం ప్రమాణ స్వీకారం చేసిన పట్టణానికి చెందిన తంగుడు నాగేశ్వరరావు,ఊన్న కృష్ణవేణి లను అభినందించిన పట్టణ టిడిపి నాయకులు ఉప సర్పంచ్ కృష్ణ బాబు, మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు, వార్డు సభ్యులు బోయిన సతీష్, ఊన్న వైకుంఠరావు, జామి వెంకట్రావు, ఇతర నేతలు. కూటమి ప్రభుత్వం మార్కెట్ కమిటీలో అన్ని వర్గాలకి సమ ప్రాధాన్యత ఇచ్చిందని వీరన్నారు. రైతులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ మార్కెట్ కమిటీ పాలనలో ముందుకు సాగాలని వీరు ఆకాంక్షించారు..

## నీటి తీరువా వసూలు నిలుపుదల చేయాలి

**మునగపాక, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** మండలంలో తోటాడ పంచాయతీలో జరిగిన రైతు సంఘం సమావేశంలో రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు కాండ్రేగుల రాము మాట్లాడుతూ నీటి తీరువా వసూళ్లను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి నీరు పంట కాలముల ద్వారా పారడం లేదని చెరువుల్లోను గడ్డల్లోనూ నీరు నిలవలేదని రైతులకు నీరేపారులేనిది నీటి తీరువ వసూలు ఏమిటని ఆయన ప్రశ్నించారు. రెవెన్యూ అధికారులు వ్యవసాయానికి నీటి తీరువా కట్టాలని డిమాండ్ నోటీస్ జారీ చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నీటి తీరువ వసూళ్లను నిలుపుదల చేయాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆళ్ల మహేశ్వరరావు, సిఐటియు నాయకులు పెంటకోట జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు

## మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవం



**నరసన్నపేట, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మార్కెట్ కమిటీ ఆవరణంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మరియు నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా చైర్మన్ ,వైస్ చైర్మన్, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ అవకాశాన్ని చైర్మన్ డైరెక్టర్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని, రైతులందరికీ ఎల్లప్పుడు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు రైతులకు పెద్దపేట వేశారని రైతుల కాకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తూ ప్రజల అభ్యున్నతికి కోరుకునే వ్యక్తిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల మండల పార్టీ అధ్యక్షులు, చైర్మన్లు, డైరెక్టర్లు ,సర్పంచ్లు ,ఎంపీటీసీ సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాను కట్టడి చేసే చట్టం తీసుకురావాలి

## పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష



**పలాస, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** సోషల్ మీడియాలో మహిళలను టార్గెట్ చేస్తూ అసభ్యంగా విమర్శిస్తున్న వారిని శిక్షించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనితను కోరారు. ఆదివారం పలాస లో గల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సోషల్ మీడియాను అదుపులోకి పెట్టేందుకు ప్రభుత్వం దృష్టి సారించాలని,చట్టాలను మార్చాలని,రిజర్వేషన్లు చూడకుండా తప్పు చేసిన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. తాము అధికారంలో ఉన్నప్పుడు గానీ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గానీ తమ కుటుంబం ను టార్గెట్ చేస్తూ మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రోద్భలంతో కొంతమంది ఆయన అనుచరులు సోషల్ మీడియాను వేదిక చేసుకుని తప్పుడు పోస్టులు,ఆరోపణతో రెచ్చిపోతున్నారని వారిని కట్టడి చేయవల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.పలాస మండలం సున్నాదేవి గ్రామానికి చెందిన దివ్యాంగుడు దున్న బాలకృష్ణ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు.వైసీపీ సానుభూతిపరుడు అయిన బాలకృష్ణ దివ్యాంగుల పెన్షన్ అందుకుంటున్నాడని,ఆయనకు శారీరక వైకల్యమే కాదు మానసిక వైకల్యం కూడా ఉందని అన్నారు.వైసీపీ అధికారంలోకి రాగానే టిడిపికి చెందిన అనేక మంది పెన్షన్లను రద్దు చేయించిన బాలకృష్ణ తన తల్లికి వితంతు పెన్షన్ కూడా అందజేస్తున్నామని గుర్తు చేశారు.బాలకృష్ణ సోదరుడు ఆర్మీలో ఉద్యోగం చేస్తున్నా కూడా మానవతా దృక్పథంతో పెన్షన్లను రద్దు చేయకుండా అందజేస్తుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పైన,రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు పైన,తన పైన కూడా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నాడని, ఆరోపించారు.శనివారం సాక్షి ఛానల్ లో తన భర్త వెంకన్న చౌదరిపై అసత్యాలు ప్రచారం చేశారని,ఎమ్మెల్యేగా తాను ఖండన ఇస్తే.. ఆ క్లిప్పింగు ను సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడని అన్నారు.తాను అధికారంలో ఉన్న, లేనప్పుడు కూడా టార్గెట్ అవుతున్నానని ఇలాంటి తప్పుడు విమర్శలకు భయపడేది లేదని అన్నారు.బాలకృష్ణ పై చర్యలు తీసుకోవాలని ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.మాజీ ఎమ్మెల్యే అప్పలరాజుకు ఐదేళ్లు ప్రజలు అవకాశం ఇస్తే నీచాతి నీచంగా రాజకీయాలను తీసుకొచ్చారని..తాను విలువలతో పెరిగానని, క్రమశిక్షణ,విలువలతో కూడిన టిడిపిలో ఉన్నానని అన్నారు.గతంలో అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు హుందాగా ప్రవర్తించారని, అప్పలరాజు చేసినటువంటి రాజకీయాలను ఏ ఒక్క నాయకుడు చేయలేదని ఎద్దేవా చేశారు.వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో అరాచకాలు, మహిళలపై దౌర్జన్యాలు జరిగాయే తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. తాను గాని తన భర్త వెంకన్న చౌదరిపై గాని ఒక్క అవినీతిని నిరూపిస్తే రాజకీయాలను విరమించుకుంటామని..లేకుంటే అప్పలరాజు తన చెప్పుతో తానే కొట్టుకోవాలని సవాల్ విసిరారు. బాలకృష్ణ సోషల్ మీడియాలో పెట్టిన క్లిప్పింగులను విలేకరుల ఎదుట చూపించారు.

# ఈ 7న కామ్రేడ్ సురేఖ పాణిగ్రాహి సంతాప సభ

## బొడ్డపాడు స్మారక భవనంలో కరపత్రాలు ఆవిష్కరణ



**పలాస, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** ఈ నెల 7 న పలాస మండలం బొడ్డపాడు గ్రామంలో నిర్వహించనున్న కామ్రేడ్ సురేఖ పాణిగ్రాహి సంతాప సభను జయప్రదం చేయాలని పలువురు ఉద్యమ నేతలు కోరారు.శ్రీకాకుళం గిరిజన రైతాంగ పోరాట యోధుడు ప్రజాకవి కామ్రేడ్ సుబ్బారావు పాణిగ్రాహి జీవిత సహచరి సురేఖ పాణిగ్రహి సంతాప సభ బొడ్డపాడు లో ఉదయం 10 గంటలకు బొడ్డపాడు అమరవీరుల స్మారక భవనం లో జరుగుతుందని ఈ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం బొడ్డపాడు లో కరపత్రాల ఆవిష్కరణ జరిగింది.భారత విప్లవోద్యమంలో అమరులైన అమరవీరుల స్మరిస్తూ ఆనాడు పాణిగ్రహి ప్రజా ఉద్యమంలో పాల్గొన్నప్పుడు సురేఖ పాణిగ్రహి ఆయన జీవిత సహచరినిగా చేదోడు వాదోడుగా నిలబడ్డారని,ఆమె జీవితాంతం విప్లవాన్ని ప్రేమించారని గుర్తు చేశారు.ఎర్రజెండాను సమున్నతంగా నిలబెట్టడంలో ఆమె వంతుగా కృషి చేశారని,సురేఖ పాణిగ్రాహి కు నివాళు అర్పించుకోవడం అంటే శ్రీకాకుళ ఉద్యమాన్ని ఆనాటి కాలమాన పరిస్థితులు నెమరు వేసుకోవడమే నని,భవిష్యత్తు ప్రజా ఉద్యమాలకు బాటలు వేయడమే నని వక్తలు అన్నారు.సురేఖ పాణిగ్రాహి సంతాప సభ నిర్వహణ కమిటీ కన్వీనర్ జోగి కోదండరావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు,సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి తామడ సన్యాసిరావు,సిపిఐ ఎంఎల్ నాయకులు కోనేరు రమేష్, అమరుల బంధుమిత్రుల కమిటీ నాయకులు తామాడ త్రిలోచనారావు, ప్రజా సంఘాల,రైతు సంఘాల నాయకులు,మద్దిల రామారావు,గొరకల బాలక్రిష్ణ,వంకల పాపయ్య,కుత్తుం దుష్యంత్,మహిళా సంఘం నాయకులు పోతనపల్లి కుసుమ,సామాజిక కార్యకర్త పోతనపల్లి అరుణ,బొడ్డపాడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.అలాగే ఈ నెల 07 వ తారీఖున జరుగు సంతాప సభకు బొడ్డపాడు గ్రామ ప్రజలు,యువజనలు,మహిళలు పెద్ద ఎత్తున సంతాప సభలో పాల్గొని విజయవంతం చేయాలని సంతాప సభ నిర్వహణకమిటి పిలుపునిచ్చింది.

# కొత్త పింఛన్ల మంజూరుతో లబ్ధిదారుల్లో ఆనందం



**ఆమదాలవలస, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** కొత్త పింఛన్ల మంజూరు తో లబ్ధిదారులకు ఆనందం కలుగుతుందని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి, మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీలో కొత్తగా మంజూరైన 79 పింఛన్లను ఆదివారం ఆమదాలవలస టిడిపి కార్యాలయం వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే అమెరికాలో జరుగుతున్న శాసనసభ సదస్సులో పాల్గొన్నందున ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని టిడిపి నాయకుల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ చేయూతను అందించాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కూన రవికుమార్ ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతినెల లబ్ధిదారుల ఇంటికే వెళ్లి పెన్షన్ అందించడంతో వారి ఇళ్లలో ఆనందాన్ని చూస్తున్నామని అన్నారు. కుటుంబంలో భర్తకు పెన్షన్ వచ్చి ఆ భర్త మరణిస్తే వెంటనే భార్యకు పెన్షన్ బదిలీ చేసే విధానాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. దీనివలన అర్హులైన ప్రతి లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ల అందేలా కృషి చేస్తుందని అన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల లబ్ధిదారులందరికీ ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి క్రమం తప్పకుండా పెన్షన్ పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని, సామాజిక పింఛన్ల పంపిణీలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ,అర్హులయిన వారికి నెల మొదటి తేదీనే నేరుగా పింఛను అందించడంతో ఈ ప్రభుత్వం తమ వెంట ఉందన్న భరోసా, ధైర్యం, నమ్మకం వారికి కలుగుతున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్ పెంపుదల చేసి గడప వద్దకే అందించడం జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామని భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిపాలనలో పేదలందరికీ సంక్షేమం అందుతుందన్నారు. అర్హత ప్రామాణికంగా తీసుకుని లబ్ధిదారులకు పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఫించన్లు ఎప్పుడూ వస్తుందో తెలియక వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు అనేక ఇబ్బందులు పడేవారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటలకు కట్టుబడి హామీలు అమలు చేసిన గొప్ప ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు చరిత్రలో నిలిచిపోతారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా సాగుతోందన్నారు. అవినీతిరహిత పాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. జనరంజక పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు పెద్ద ఎత్తున ఆదరిస్తున్నారని చెప్పారు. మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా మంజూరైన 79 పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తమ్మినేని రవి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, టిడిపి జిల్లా కార్యదర్శి మొదలవలస రమేష్, టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు సంపద రావు మురళి, టిడిపి నాయకులు తమ్మినేని విద్యాసాగర్, బోర గోవిందరావు, కూన రాము, కూన ఆంజనేయులు, రెడ్డి రాంబాబు, బోనెల అప్పారావు, ఎన్ని శ్రీదేవి, బోయిన సునీత, తదితరులు పాల్గొన్నారు.

# హోంమంత్రిని కలిసిన జిల్లా ఎస్పీ మహేశ్వర రెడ్డి



**శ్రీకాకుళం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అరసవల్లి శ్రీ సూర్య నారాయణ స్వామి వారిని, శ్రీకూర్మంలో ఉన్న శ్రీకూర్మనాథ స్వామి వారిని ఆదివారం దర్శించుకున్నారు జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ని ముందుగా అరసవిల్లి ఆలయం ఆవరణంలో జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ముందుగా అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని, శ్రీకూర్మంలో ఉన్న శ్రీకూర్మనాథ స్వామి వారిని దర్శించుకుని వేదపండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి కెవి రమణ, డీఎస్పీలు ప్రసాద్ రావు, శేషాద్రి, సీఐలు ఇమ్మానియేల్ రాజు, పైడిపు నాయుడు, ఇతర పోలీసు అధికారులు ఉన్నారు.

# చోరీలకు పాల్పడిన ముగ్గురు నిందితులు అరెస్ట్

## ఐదు తులాల బంగారం,450 గ్రాములు వెండి స్వాధీనం



**పలాస, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పరిసర గ్రామాలలో తాళం వేసి ఉన్న ఇళ్లలో పలు చోరీలకు పాల్పడిన ఒరిస్థా రాష్ట్రానికి చెందిన సంతోష్ సాహు, రాజ్ కుమార్ సేతీ, బబుల్ల సేతీ అనే ముగ్గురు నిందితులు వారు చోరీ చేసిన బంగారం విక్రయించేందుకు కాశీబుగ్గ వస్తుండగా ఆదివారం సాయంత్రం కోసంగిపురం జంక్షన్ వద్ద అరెస్టు చేసి,వారి వద్ద నుంచి ఐదు తులాల బంగారం,450 గ్రాములు వెండి, 8 వేల రూపాయలు నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని కాశీబుగ్గ డి.ఎస్.పి వి.వెంకట అప్పారావు తెలిపారు. కాశీబుగ్గ పోలీస్ స్టేషన్లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలు ఆయన వెల్లడించారు.నిందితులు కాశీబుగ్గ వివేకానందకోలనీ,లక్ష్మీపురం,పెద్ద నారాయణపురం వంటి గ్రామాలలో తాళం వేసి ఉన్న ఇళ్లలో చోరీకి పాల్పడడంతో పాటు రెండు చైన్ స్నాచింగ్ కేసులలో నేరాలకు పాల్పడ్డారని తెలిపారు.గతంలో వీరు ఆంధ్రా, ఒరిస్సా ప్రాంతాలలో మోటారు సైకిళ్లు దొంగతనం చేసిన నేరానికి ఒరిస్సా జైలులో శిక్ష అనుభవించి,బయటకు వచ్చి మళ్లి దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు.పలు ఇళ్లలలో దొంగతనం కేసులపై కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ కు అందిన సమాచారం మేరకు తమ వద్ద ఉన్న టెక్నాలజీని వినియోగించి నిందితులను పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ నిందితులు ముందుగా తాళం వేసి ఉన్న ఇళ్ల ప్రాంతాలలో రెక్కి నిర్వహించి నేరాలకు పాల్పడుతున్నారన్నారు.ఇళ్లలో బంగారం, వెండి వంటి విలువైన వస్తువులు ఉంచి తాళాలు వేసి బయటకు వెళ్లడం సరికాదని, విలువైన వస్తువులు ఇంటిలో ఉంటే బంధువులను ఆ ఇంటిలో ఉంచాలని,లేదా మీతో పట్టుకువెళ్లాలని ప్రజలకు డి.ఎస్.పి సూచించారు.అదే విధంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే కేసులు ఛేదించేందుకు సులువుగా ఉంటుందన్నారు.ఈ కేసులు ఛేదించేందుకు ప్రతిభ కనభరిచిన కాశీబుగ్గ. సిఐ పి.సూర్యనారాయణ,ఎస్ఐ ఆర్.నర్శింహమూర్తి,హెచ్ సి లు ఎ.శ్రీనివాసరావు,గవరయ్య,కానిస్టేబుల్స్ ఉషాకిరణ్,నీలకంఠం లకు కాశీబుగ్గ డి.ఎస్.పి అభినందించారు.

## పొట్నూరు కిషోర్‌కు దువ్వాడ పరామర్శ



**పలాస, ఆగష్టు 3, మేజర్‌న్యూస్:** పలాస మండలం చినంచల గ్రామానికి చెందిన పొట్నూరు కిషోర్ ఆరోగ్యం బాగులేక విశాఖపట్నం లో గల హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న పలాస పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు దువ్వాడ శ్రీధర్ (బాబా) ఆదివారం పరామర్శించారు. బాధితుడికి మనోధైర్యం కల్పించి,తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని భరోసా కల్పించారు.పొట్నూర్ కిషోర్ ఆరోగ్యం తొందరగా కోలుకోవాలని సాయి బాబా ను ప్రార్థించారు. పరామర్శించిన వారిలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు సిర్ల రవిచంద్ర(బుజ్జి),కూన హేమాచలం,దేవేంద్ర, కంచరాన మధు,బమ్మిడి సురేష్,దవల శ్యాంసుందర్,కొవ్వూరు సంతోష్ తదితరులు ఉన్నారు.

## 32 వార్డులో ఉచిత వైద్య శిబిరం



**విశాఖపట్నం, ఆగష్టు 3, మేజర్‌న్యూస్:** నగరంలోని 32 వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు తెలుగు అర్జున్, మహిళా నాయకురాలు లక్ష్మి ఆధ్వర్యంలో అల్లిపురం భీమ్ నగర్ లో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. బీపీ షుగర్ ఐ డెంటల్ తదితర పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 32 వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షుడు తెలుగు అర్జున్ మాట్లాడుతూ తాను జనసేన పార్టీ తరఫున నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సూచనలతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు తాను 25 పైగా ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించినట్టు వివరించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని పెద్దలు చెప్పిన విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ప్రస్తుతం ఉన్న ఆహారపు అలవాట్లు నేపథ్యంలో పలు రోగాల బారిన ప్రజలు పడుతున్నారన్నారు. అయితే ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండవచ్చునన్నారు. 32 వార్డులో పేదలు ఎక్కువగా ఉన్నారని వారి కోసం ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరం నిర్వహించడానికి సహకరించిన విజన్ ట్రీ, వి డెంటల్, క్యాన్సర్ క్లినిక్, మెడాల్ సంస్థలకు తెలుగు అర్జున్ కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో వి డెంటల్ డైరెక్టర్ డాక్టర్ కె రమేష్, డాక్టర్ కె అస్మ, సీయన్ క్యాన్సర్ క్లినిక్ డాక్టర్ భారతీదేవి, వీరయ్య, విజన్ ట్రీ ఆప్తమలిస్ట్ భాను, మెడల్ ప్రతినిధి అఖిల్ తోపాటు భీమనగర్ ప్రెసిడెంట్ నారాయణరావు, జన సైనికులు డోల దుర్గాప్రసాద్, పి శ్రీను ,పి కనకరాజు, ఎస్ దుర్గాప్రసాద్, సూరిబాబు, జాన్, ఉమా, వల్లి, కే రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమం



**అచ్చుతాపురం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** గ్రామ నాయకుల ఆధ్వర్యంలో "బాబు స్యూరిటీ - మోసం గ్యారంటీ" రచ్చబండ కార్యక్రమం 3వ రోజు యలమంచిలి నియోజకవర్గ అచ్చుతాపురం మండలంలో, సోమవారం 04-08-2025 ఉదయం 9:00 గం.ల నుండి 11:30 గం. వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం మండల పార్టీ కమిటీ మరియు గ్రామ శాఖ వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో ఈ క్రింది గ్రామాల్లో జరుగుతుంది: జగ్గన్నపేట కాజీపాలెం పెదపాడు తిమ్మరాజుపేట. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కర్ణం ధర్మ శ్రీ పాల్గొంటారని తెలిపారు ఈ అక్క కార్యక్రమానికి మండల వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొవాలని పిలుపునిచ్చారు. అందరూ తప్పకుండా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నారు. కరణం ధర్మశ్రీ మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త ఓ ప్రకటన ద్వారా తెలియపరిచారు.

## 2006 బ్యాచ్ అచ్యుతాపురం జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల అపూర్వ కలయిక





**అచ్యుతాపురం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం జడ్పీహెచ్ఎస్ (జడ్పీ హెచ్ఎస్)లో 2006లో చదువుకున్న బాల్యమిత్రులు ఆగస్టు 3న మళ్లీ ఒకచోట చేరి అపూర్వమైన స్నేహ సంబరాలను జరుపుకున్నారు.బాల్యం నిండిన ఆత్మీయతను పంచుకుంటూ, పాఠశాల రోజుల్లో గడిపిన అనుభూతులను ఒకరితో ఒకరు పంచుకున్నారు. ఉపాధ్యాయుల గౌరవార్థం ఒక చిన్న కార్యక్రమం నిర్వహించి, స్నేహ బంధాలను మరింత బలపరచేందుకు ఫోటోలు, కేక్ కట్, గేమ్స్ వంటి కార్యక్రమాలతో వేడుక నిర్వహించారు.ఈ కలయిక సందర్భంగా విద్యార్థులు "స్నేహం కాలాన్ని దాటి సాగుతుంది" అంటూ ఉత్సాహంగా భావనలు వ్యక్తం చేశారు. అదేవిధంగా తమతో పాటు చదువుకునే తోటి స్నేహితుడు చెట్టు పైనుంచి పడిపోయి మరణించడం జరిగింది వాళ్ల కుటుంబానికి 2005 బ్యాచ్ అందరూ కలిసి 65 వేల రూపాయలు తమ కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు.

## అన్నదాత సుఖీభవ పథకం రైతులకు వరం

### - టిడిపి యువజన నేత తలగాన నరసింహమూర్తి.



**పలాస, ఆగష్టు 3, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకునేలా రైతాంగానికి పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయడం రైతులు పాలిట వరంగా మారిందని టిడిపి పలాస మండల యువజన నేత తలగాన నరసింహ మూర్తి అన్నారు.ఆదివారం ఆయన పలాస రూరల్ మండలం పెదంచలలో మాట్లాడుతూ.. విజన్ 2047 ప్రణాళికకు అనుగుణంగా స్వర్ణాంధ్ర సాధన దిశగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని, దానిలో భాగమే అన్నదాత సుఖీభవ పథకమని అన్నారు.ఇదొక చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఐదు కోట్ల మంది ఆంధ్రుల ఆకాంక్షలకు అద్దం పట్టేలా సుస్థిరాభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం పయనిస్తుందని, అలాగే ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తుందని ఆయన చెప్పారు.దేశానికి వెన్నెముకగా ఉన్న అన్నదాతలకు అండగా కూటమి సర్కార్ రైతాంగ ప్రయోజనాల కోసం అనేక కొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టిందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తుందన్న ఆశా భావాన్ని ఆయన వ్యక్తం చేశారు. అన్నదాతల కుటుంబాల్లో ఆనందం నింపడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్రాల్లోనే ఎన్డీఏ ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని ఆయన తెలిపారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుందని, దీనికి 'అన్నదాత సుఖీభవ' పథకం నిదర్శమని ఆయన పేర్కొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు"అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ పథకం" కింద ప్రతి ఏటా 20 వేలు రూపాయలు ఆర్థిక సాయం అందించడం గొప్ప విషయం అన్నారు.ఈ పథకం కింద రాష్ట్రంలో 48.86 లక్షల మంది రైతు ఖాతాల్లో రూ.3,174,43 కోట్లు జమ చేయడం జరిగిందని తెలిపారు.రైతులు సంక్షేమానికి కట్టుబడి ఉన్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున పథకాలు అమలు చేయడమే కాకుండా, బడ్జెట్లో నూ వ్యవసాయ రంగానికి నిధులు కేటాయింపులు పెంచారని ఆయన గుర్తు చేశారు. ప్రధానంగా పలాస నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష చొరవ మేరకు సాగునీటి వనరులు సద్వినియోగం అయ్యేటట్లు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, అదేవిధంగా దివంగత నేత హనుమంతు అప్పయ్య దొర చిరకాల వాంఛ అయిన ఆఫ్ షోర్ ప్రాజెక్ట్ పనులు మళ్లీ పునః ప్రారంభానికి ఆమె కృషి అభినందనీయమని నరసింహమూర్తి స్పష్టం చేశారు.

## యోగాతో మానసిక ఆనందం..

### - ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి




**నరసన్నపేట, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** నరసన్నపేట జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం జిల్లాస్థాయి యోగాసన పోటీలు నిర్వహించారు. యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్, వివేకనంద ధ్యాన యోగ సమితి ఆధ్వర్యంలో ఈ పోటీలకు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి పాల్గొని పోటీలను ప్రారంభించారు. యోగాతో మానసిక ఆనందం లభిస్తుందని, ప్రతి ఒక్కరి జీవితంలో యోగా భాగస్వామ్యం కావాలని, నిరంతరము యోగాసనాలతో అనారోగ్య సమస్యలు దూరమవుతాయని అన్నారు. గెలుపొందిన విద్యార్థులకు, యోగ అభ్యాసకులకు బహుమతులు సర్టిఫికెట్లు అందజేశారు. జిల్లా నుండి 48 మంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలియజేశారు. యోగ పోటీలలో సుమారు 400 మంది పాల్గొన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, శ్రీ వివేకానంద ధ్యాన యోగ సమితి అధ్యక్షులు కింజరాపు రామారావు, స్థానిక టిడిపి నేతలు, ఉన్నత పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు..

## డా బి ఆర్ అంబేద్కర్ గురుకులాల్లో మిగిలి వున్న సీట్లుకు దరఖాస్తులు ఆహ్వానం



**సబ్బవరం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం సబ్బవరం గ్రామంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాల్లో 5వ మరియు 11వ తరగతిలలో ఎస్సీ కేటగిరీ లో మిగిలి ఉన్న సీట్లను ఆయా పాఠశాలలో స్పాట్ అడ్మిషన్ కల్పించడం జరుగుతుంది. ఉమ్మడి జిల్లాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాల్లో అడ్మిషన్లు జరుగుచున్నవి. కావున అర్హులైన విద్యార్థి, విద్యార్థులు ఏ గురుకులంలో అయితే ప్రవేశం కోరుచున్నారో ఆ గురుకులంలో సంప్రదించి స్పాట్ అడ్మిషన్ పొందవచ్చునని ఉమ్మడి జిల్లాల సమన్వయ అధికారి ఎన్ రామకృష్ణ తెలియజేశారు.

## సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మహర్దశ, తారు, సిమెంట్ రోడ్డు నిర్మాణం



**సబ్బవరం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం సబ్బవరం గ్రామంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సంబంధించి వి.ఎం.ఆర్.డి.ఏ వారు సుమారు 58 లక్షలు మంజూరు చేసి, సబ్బవరం ప్రధాన రహదారి నుండి కళాశాల ప్రాంగణం వరకు తారు రోడ్డును, మరియు సిమెంట్ రోడ్డును నిర్మాణం పూర్తి చేసి ఈరోజు వాటిని ప్రారంభించడం జరిగింది... ఈ నిర్మాణానికి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ రిటైర్డ్ పోలా భాస్కర రావు,ఐ.ఏ.ఎస్ , వి ఎం ఆర్ డి ఏ విభాగాన్ని సంప్రదించిన తదుపరి, పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు , ఎమ్మెల్సీ డాక్టర్ వ్యాపాడ చిరంజీవి రావు, నిరంతరమైన కృషి ఫలితంగా, ఈరోజు సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు, పూర్తిస్థాయి తారు రోడ్డు మరియు సిమెంట్ రోడ్డు ద్వారా, సమస్య పరిష్కరించడంతో పాటు విద్యార్థులకు ఎంతగానో, ఉపయోగపడడం జరుగుతుంది. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి, కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ బి.సీతాలక్ష్మి, నిరంతరము అధికారులు మరియు ప్రజాప్రతినిధులతో సమ్నాయం చేయడంతో పాటు, ప్రిన్సిపల్ డాక్టర్.బి శంకర్ , పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందించడం తో, కళాశాలకు తీవ్రమైన సమస్య, రహదారుల నిర్మాణం పూర్తయింది... ఈ సందర్భంగా, కళాశాల ప్రిన్సిపల్, డాక్టర్ బి. శంకర్ , రిటైర్డ్ ప్రిన్సిపాల్, డాక్టర్ బి.సీతాలక్ష్మి , కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు కి, ఉత్తరాంధ్ర పట్టబదుల నియోజకవర్గం శాసనమండలి సభ్యులు డాక్టర్ వేపాడ.చిరంజీవి గ, విఎంఆర్డిఏ, చైర్మన్ ప్రణవ్ గోపాల్ , కమిషనర్ విశ్వనాథం ఐఏఎస్ కి, ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.

# నర్సెస్ అసోసియేషన్ పోస్టర్‌ను ఆవిష్కరించిన



**విశాఖపట్నం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** సెప్టెంబరు 19, 20తేదీలలో ట్రైన్డ్ నర్సెస్ అసోసియేషన్ అఫ్ ఇండియా( టిఎన్ ఎఐ)31వ రాష్ట్ర ద్వై వార్షిక సమావేశాలను నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు నగరంలోని హెూటల్ రాక్ డేల్ లో శనివారం ముందస్తు కార్యక్రమ నిర్వహణా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ "లెర్నింగ్ టుడే,లీడింగ్ టుమారో -ది జర్నీ అఫ్ నర్సింగ్ స్టూడెంట్ "(నర్సింగ్ విద్యార్థి ప్రయాణం -నేడు నేర్చుకొనుట, రేపు నడిపించుట )ప్రధాన అంశంగా ఈ సమావేశాలను నగరంలోని బీచ్ రోడ్ లో గల ఏయూ కాన్వొకేషన్ సెంటర్ లో నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రభుత్వ, ప్రైవేటు నర్సింగ్ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ముందస్తు నిర్వహణ ప్రత్యేక సమావేశంలో టిఎన్ ఎఐ అధ్యక్షురాలు డాక్టర్ సి.ఆర్. షంషేర్ బేగం, కార్యదర్శి,ఆంధ్రప్రదేశ్ నర్సెస్ అండ్ మిడ్ వైఫరీ కౌన్సిల్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.సుశీల,అడ్వైజర్ గవర్నమెంట్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సత్య వల్లి, కౌన్సిల్ సభ్యురాలు, నర్సింగ్ ఎడ్యుకేషన్ అధ్యక్షురాలు డి. ఉష పన్నాగ వేణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సెయింట్ లూక్స్ కాలేజీ ఆఫ్ నర్సింగ్ కార్యదర్శి ఎం. ప్రీతం లూక్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల నుండి ఆయా నర్సింగ్ కాలేజీల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, ప్రైవేట్ నర్సింగ్ కళాశాలల యాజమాన్యాలు,వారి ప్రతినిధులు ఈ సమావేశాల్లో పాల్గొంటారని తెలిపారు.

## ప్రతి సోమవారం వీఏంఆర్‌డీఏలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**విశాఖపట్నం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** వీఏంఆర్‌డీఏలో సోమవారం (04-08-2025) ఉదయం 10.30 గంటల నుంచి 12 గంటల వరకు జరిగే "ప్రజా దర్బార్" పేరిట జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తాను ప్రత్యక్షంగా పాల్గొంటానని వీఏంఆర్‌డీఏ చైర్ పర్సన్ శ్రీ ఎంవి ప్రణవ్ గోపాల్ గారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వీఏంఆర్‌డీఏకి సంబంధించిన అన్ని రకాల సమస్యలపై మాత్రమే వినతులు స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయటం జరుగుతోంది అని చైర్ పర్సన్ ఎం వి ప్రణవ్ గోపాల్ తెలిపారు.

## దస్తావేజు లేఖరుల సంఘ అధ్యక్షునిగా చిదంబర స్వామి



**నర్సీపట్నం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం సభ రిజిస్టార్ కార్యాలయం వద్ద జరిగిన దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ఎన్నికల్లో లేఖర్ల సంఘం సభ్యులు నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులు సున్నం చిదంబర స్వామి. ఉపాధ్యక్షులు మేడపరడ్డి సత్తిబాబు. సెక్రెటరీ రుత్తల నాగ శివ కమార్. ట్రెజరర్ ఆర్ల సత్యవాణి. జాయింట్ సెక్రెటరీ పైల అప్పలనాయుడు ను సంఘ సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు సమావేశం



**అచ్యుతాపురం, ఆగస్టు 3, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం, రాంబిల్లి మండల జూనియర్ ఎన్టిఆర్ ఫాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎరిపల్లి ముత్యాలు ఉపాధ్యక్షులు పంచదార్ల పైడిరాజు రోజు ఈ రెండు మండలాల జూనియర్ ఎన్టిఆర్ ఫాన్స్ అసోసియేషన్ బోర్డు మెంబర్స్ తో ఎస్.టి.బి.ఎల్ థియేటర్ అచ్యుతాపురం నందు మీటింగ్ నిర్వహించడం జరిగినది. ఈ నెల విడుదల కు సిద్దమైన వార్-2 సినిమా వేడుకలును నిర్వహించు ప్రణాలికలను మెంబర్స్ తో చర్చించి వారియొక్క సలహాలను తీసుకున్నారు. అదేవిదముగా ఈ నెల 10 వ తారీఖున జూనియర్ ఎన్టిఆర్ గారి 40 అడుగుల భారీ ప్లేక్సిను థియేటర్ వద్ద ఏర్పాటు విషయమై అందరితో చర్చించారు. రెండు మండలముల కార్యవర్గానికి ప్రతి గ్రామం నందు జూనియర్ ఎన్టిఆర్ ఫాన్స్ ను గుర్తించి ప్రతి గ్రామం నకు ఒక గ్రామ స్థాయి అధ్యక్షుడిని ఏర్పాటుచేయడం, వారి ద్వార జూనియర్ ఎన్టిఆర్ యొక్క కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులు పుర్రె రవిచంద్ర, , జనరల్ సెక్రటరీ చెల్లురి ఆనంద్, జాయింట్ సెక్రటరీ ఆడాడ చిన్న, ట్రెజరీ వసాది ఉదయభాస్కర్, జాయింట్ ట్రెజరీ యాక తులసి, సోషల్ మీడియా ఇంచార్జ్ ఎం.నుకరాజు, ఆర్గనైజర్ పంచదార్ల అనిల్, పర్యవేక్షకులు కేశవ, మురళి, శేఖర్, బోర్డు మెంబర్లు మరియు గ్రామ అడ్మిన్లు పాల్గొన్నారు.